

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 121 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 7 సెప్టెంబర్ 2025 | వెల : 4/-



# గంగమ్మ ఒడికి గణనాథుడు

ఘనంగా ముగిసిన మహా నిమజ్జనం

ఘనంగా ముగిసిన ఖైరతాబాద్ గణపతి నిమజ్జన కార్యక్రమం

హుస్సేన్ సాగర్‌లో లంబోదరుడికి భక్తుల ఘన వీడ్కోలు

భారీ క్రేన్ సహాయంతో విగ్రహ నిమజ్జనం

భక్తజన సంద్రంగా మారిన ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాలు

గణపతి బప్పా మోరియా నినాదాలతో మార్మోగిన వీధులు

2



# కుటుంబ బంధంలో దళపతి?

- తన రక్తం పంచుకుని పుట్టిన వాళ్లే తనకు రాజకీయంగా ఇబ్బందులు పెడుతున్నా ఏమీ చేయలేని నిస్సహాయత స్థితిలోకి కేసీఆర్ వెళ్లారనే అనుకోవాలి.
- ఎందుకంటే కల్వకుంట్ల కవితను సస్పెండ్ చేసినంత మాత్రాన కవిత చేసిన ఆరోపణలు పార్టీని బాగా డ్యామేజీ చేశాయి
- ఒకప్పుడు చాణక్యుడిగా, వ్యూహాలను రచించడంలో దిట్టగా పేరు తెచ్చుకున్న కేసీఆర్ కనీసం తన కుటుంబ సభ్యులను కంట్రోల్ చేసుకోలేకపోతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి
- ఒకవైపు అనారోగ్యం, మరొకవైపు కుటుంబ పరంగా పార్టీలో తలెత్తిన విభేదాలు కేసీఆర్‌ను మరింత కుంగదీస్తున్నాయనే అనుకోవాలి

హైదరాబాద్

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ బంధంలో చిక్కుకున్నట్లే కనిపిస్తుంది. తన రక్తం పంచుకుని పుట్టిన వాళ్లే తనకు రాజకీయంగా ఇబ్బందులు పెడుతున్నా ఏమీ చేయలేని నిస్సహాయత స్థితిలోకి కేసీఆర్ వెళ్లారనే అనుకోవాలి. ఎందుకంటే కల్వకుంట్ల కవితను సస్పెండ్ చేసినంత మాత్రాన కవిత చేసిన ఆరోపణలు పార్టీని బాగా డ్యామేజీ చేశాయి. ఒకప్పుడు చాణక్యుడిగా, వ్యూహాలను రచించడంలో దిట్టగా పేరు తెచ్చుకున్న కేసీఆర్ కనీసం తన కుటుంబ సభ్యులను కంట్రోల్ చేసుకోలేకపోతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. - మిగతా3లో





## మోదీ గొప్పే.. కానీ పనులే నచ్చడం లేదు

- " నేనెప్పుడూ మోదీతో స్నేహంగా ఉంటా
- మోదీ గొప్ప ప్రధానమంత్రి. కానీ, ఈ సమయంలో ఆయన చేస్తున్నది నాకు నచ్చడం లేదు
- భారత్‌తో మాకు ప్రత్యేక బంధం ఉంది.. ఆందోళన ఏమీ లేదు
- రెండు దేశాలు కొన్ని సందర్భాల్లో మాత్రమే విభేదించాయి"



## భూటాన్‌లో ఆదానీ పెట్టుబడి

- 570 మెగావాట్ల జల విద్యుత్ ప్రాజెక్టును ఏర్పాటు చేసేందుకు కీలకమైన ఒప్పందం
- ఈ రెండు కంపెనీలు సుమారు రూ. 6 వేల కోట్లు పెట్టుబడులు పెట్టనున్నాయి.
- భూటాన్ ప్రధాని దాషో షెరింగ్ టోబ్గే, అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ సమక్షంలో ఒప్పంద సంతకాలు



## ట్యాంక్‌బండ్‌కు సీఎం రేవంత్

- గణేశ్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన
- సీఎం రేవంత్ రెడ్డి సాధారణ వ్యక్తిగా ట్యాంక్ బండ్ వద్దకు వచ్చి నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలించారు
- రేవంత్ రెడ్డి రావడంతో భారీగా ప్రజలు తరలివచ్చారు
- ప్రజలకు అభివాదం చేస్తూ.. ముందుకు కదిలారు.

హైదరాబాద్

నగర వ్యాప్తంగా వినాయక నిమజ్జనాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ట్యాంక్‌బండ్ వద్ద జరుగుతున్న గణేష్ నిమజ్జనాల వేడుకను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. ఎవరికీ ఎలాంటి - మిగతా3లో



## ట్రంప్ వ్యాఖ్యలను అభినందిస్తున్నా

- సుంకాల వివాదాల నడుమ : ట్రంప్ కామెంట్స్‌పై ప్రధాని మోదీ
- "ఇరు దేశాల సంబంధాలపై అధ్యక్షుడు ట్రంప్ భావాలు, సానుకూల దృక్పథాన్ని అభినందిస్తున్నా
- భారత్, అమెరికా మంచి భవిష్యత్తు, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయి
- దీనికి కొన్ని గంటల ముందు భారత్‌తో సంబంధాలపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.
- ఇటీవల చైనాలో జరిగిన షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సుకు ప్రధాని మోదీ హాజరైన సంగతి తెలిసిందే.

## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం



- అభివృద్ధి, సంక్షేమాన్ని జోడేద్దుల వలె ముందుకు తీసుకువెళుతున్నాం
- రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్లు ఎవరిది, ఏ స్థాయిలో ఉందో చూసి వెంటనే లబ్ధిదారుని ఖాతాలో ప్రతి సోమవారం డబ్బులు జమచేస్తున్నాం
- రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

వనపర్తి

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే విధంగా చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో సహచర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి - మిగతా3లో



## హైదరాబాద్‌లో భారీ డ్రగ్స్ ఫ్యాక్టరీ గుట్టురట్టు

- 30 వేల కోట్లు విలువైన డ్రగ్స్ స్వాధీనం
- విదేశాలను సరఫరా చేస్తున్నట్లు మహారాష్ట్ర పోలీసులు గుర్తింపు
- మేడ్చల్ కేంద్రంగా డ్రగ్స్ తయారుచేస్తున్న 13 మంది ముఠాను పోలీసులు అరెస్ట్
- 32 వేల లీటర్ల రా మెటీరియల్‌ను మహారాష్ట్ర పోలీసులు స్వాధీనం

## ముందుకు పోయేది ఏట్లా!

- ఎర్రవెల్లిలో కేసీఆర్ చర్చలు.. హాజరైన పార్టీ ప్రతినిధులు
- కవిత చేసిన ఆరోపణలపై ప్రధానంగా చర్చించినట్లుగా తెలుస్తోంది
- కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లో ఆరోపణలపై జస్టిస్ పీసీ ఘోస్ కమిషన్ రిపోర్టు పై సీబీఐ విచారణ జరగనుంది
- సీబీఐ డైరక్టర్ స్వయంగా హైదరాబాద్ రావడంతో సీరియస్ గా విచారణ జరుగుతుందని అనుకుంటున్నారు.
- ఇటీవల అసెంబ్లీలో చోటుచేసుకున్న పరిణామాలు, కాళేశ్వరంపై దర్యాప్తును సీబీఐకి అప్పగించడం, ఎమ్మెల్సీ పదవికి, భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కవిత రాజీనామా చేయడం తదితర అంశాలపై వీరు చర్చిస్తున్నట్లు తెలుస్తోంది.



హైదరాబాద్

భారత రాష్ట్ర సమితి అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) తన ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో శనివారం ఉదయం పార్టీ కీలక నాయకులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు (కేటీఆర్), మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, శంబిపూర్ రాజు, మాజీ మంత్రి టి. హరీశ్ రావు పాల్గొన్నారు. తెలంగాణ రాజకీయాల్లో తాజా పరిణామాలు, పార్టీ భవిష్యత్ వ్యూహాలపై ఈ సమావేశంలో చర్చలు జరిగాయి. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో జరిగిన ఈ సమావేశంలో కేటీఆర్ ఉదయం నుంచి ఉండగా, లక్ష్మారెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, శంబిపూర్ రాజు వరుసగా కేసీఆర్ నివాసానికి చేరుకున్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు కాస్త ఆలస్యంగా - మిగతా3లో

# ముందుకు పోయేది ఏట్లా!

-మొదటిపేజీ తరువాయి

ఫామ్‌హౌస్‌కు చేరుకున్నారు. తెల్లవారుజామునే ఆయన లండన్ నుంచి హైదరాబాద్ వచ్చారు. కవిత చేసిన ఆరోపణలపై ప్రధానంగా చర్చించినట్లుగా తెలుస్తోంది. సంతోష్ రావుతో కలిసి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి భారీ అవినీతికి పాల్పడ్డారని మోకిలా వద్ద రూ.750కోట్ల విల్లా ప్రాజెక్టులు నిర్మిస్తున్నారని ఆరోపించారు. ఈ క్రమంలో పోచంపల్లిని కూడా ఫామ్ హౌస్ కు పిలిపించడం ఆసక్తికరంగా మారింది. అదే సమయంలో కాళేశ్వరం అంశంపైనా చర్చించినట్లుగా తెలుస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, బీఆర్ఎస్ అనేక రాజకీయ సవాళ్లను ఎదుర్కొంటోంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లో ఆరోపణలపై జస్టిస్ పీసీ ఘోస్ కమిషన్ రిపోర్టు పై సీబీఐ విచారణ జరగనుంది. సీబీఐ డైరక్టర్ స్వయంగా హైదరాబాద్ రావడంతో సీరియస్ గా విచారణ జరుగుతుందని అనుకుంటున్నారు. ఇది పూర్తిగా కాళేశ్వరం పై జరుగుతున్న కుట్రగా రజల్లోకి తీసుకెళ్లాలని కేసీఆర్ నాయకులకు సూచిస్తున్నారు. బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్తంగా విస్తృత సమావేశాలు నిర్వహించి, పార్టీ కార్యకర్తల ఉత్సాహాన్ని పెంచేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు సమాచారం. కవిత సొంత పార్టీ పెట్టే అవకాశాలపై కూడా చర్చించారు. కవిత పార్టీ పెడితే అనుసరించాల్సిన వ్యూహంపైనా ఓ అభిప్రాయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం ప్రభుత్వం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. కానీ బీఆర్ఎస్ అంతర్గత



రాజకీయాలతో సమస్యలను ఎదుర్కోటోంది. వీటికి ఎక్కువ ప్రాధాన్యత రాకుండా ఉండాలంటే.. కవితను తక్కువగా టార్గెట్ చేసుకుని.. ప్రభుత్వాన్ని ఎక్కువగా విమర్శించాలన్న అభిప్రాయం వినిపించింది. ఈ సమావేశం సుదీర్ఘంగా సాగే అవకాశాలు ఉన్నాయి.

### హంపి టూర్ పై చర్చోపచర్చలు

తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ పార్టీ అంతర్గత వ్యవహారాలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ కావడం, ఆ తర్వాత ఆమె పార్టీకి రాజీనామా చేయడం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారాయి. బీఆర్ఎస్ వ్యవహారం ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా కొత్త మలుపులు తిరుగుతోంది. కవిత మద్దతుదారులుగా భావిస్తున్న 'కవితక్క అప్‌డేట్స్' అనే 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతా నుంచి వస్తున్న వరుస పోస్టులు పార్టీలో కలకలం రేపుతున్నాయి. తాజాగా ఆ ఖాతా నుంచి చేసిన ఓ పోస్ట్ బీఆర్ఎస్‌లో పెను దుమారం రేపుతోంది.బీఆర్ఎస్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలోనే కేటీఆర్‌కు వ్యతిరేకంగా కొందరు సీనియర్ నేతలు కుట్ర పన్నారని ఈ పోస్టులో సంచలన ఆరోపణలు చేశారు. నల్గొండ జిల్లాకు చెందిన ఓ ముఖ్య నేత పార్టీ ఇస్తున్నారనే నెపంతో కొందరు ఎమ్మెల్యేలను హంపికి తీసుకెళ్లారని పేర్కొన్నారు. అక్కడ వారు పార్టీ నాయకత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారని ఆ పోస్టులో వెల్లడించారు."కేసీఆర్ తర్వాత ఆయన కొడుకు కాబట్టి కేటీఆర్‌ను సీఎం చేస్తే మేం ఒప్పుకోం. ఈ పార్టీకి ఓనర్లం మేమే" అంటూ ఆ సమావేశంలో నేతలు వ్యాఖ్యానించినట్లు ఆరోపించారు. అంతటితో ఆగకుండా, పార్టీకి, కేసీఆర్‌కు వ్యతిరేకంగా వారు పాటలు కూడా పాడారని ఆ పోస్టులో పేర్కొనడం గమనార్హం. నేరుగా ఎవరి పేర్లనూ ప్రస్తావించకుండా 'హంపిలో కమలాన్ని మొలకెత్తించాలని అనుకున్న కారు ఓనర్లు' అనే క్యాప్షన్ తో ఈ ఆరోపణలు చేశారు.ఇటీవల కవిత తన రాజీనామా సందర్భంగా ఎమ్మెల్యేల హంపీ టూర్ గురించి ప్రస్తావిస్తూ హరీశ్‌రావుపై పరోక్షంగా విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే అంశంపై మరిన్ని వివరాలు బయటకు రావడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ వరుస లీకుల వెనుక ఎవరున్నారు, ఈ ఆరోపణల్లో నిజానిజాలెంత అనే దానిపై బీఆర్ఎస్ శ్రేణుల్లో తీవ్ర గందరగోళం నెలకొంది.

# జాగృతి కవిత చేరుతుందా...

**హైదరాబాద్ :** భారత రాష్ట్రసమితి(బీఆర్ఎస్)పై సంచలన తిరుగుబాటు చేసి.. పార్టీ సస్పెండ్‌కు గురైన కల్వకుంట్ల కవిత ఇప్పుడు తన స్వచ్ఛంద సంస్థ జాగృతి పేరుతో రాజకీయం చేయాలని భావిస్తోంది. అయితే ఈ ఆలోచనలను కూడా ఆదిలోనే తుంచే యాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యూహాత్మ కంగా పావులు కదుపుతున్నారు. శత్రు శేషం ఉండొద్దన్న కారణంతో తన తోడబుట్టిన చెల్లెలు కల్వకుంట్ల కవితపై రాజకీయంగా కఠిన వైఖరి అవలంబిస్తున్నారు బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు, సీఎం కేసీఆర్ వ్యక్తిగత సహాయకుడు సంతోష్‌కుమార్‌పై కవిత అవినీతి ఆరోపణలు చేశారు. దీంతో వెంటనే ఆమెపై సస్పెన్షన్ వేటు వేశారు. ఈ చర్య కేవలం కవితను రాజకీయంగా ఒంటరిని చేయడానికే కాక, ఆమె పార్టీలోని ప్రభావాన్ని తగ్గించే లక్ష్యంతో జరిగినట్లు కనిపిస్తోంది. కేటీఆర్, తన తండ్రి కేసీఆర్‌తో కలిసి ఎర్రవలి ఫామ్ హౌస్‌లో సుదీర్ఘ చర్చలు జరిపిన తర్వాత, కవిత రాజకీయ కదలికలను అడ్డుకోవడానికి కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నట్లు సమాచారం.తెలంగాణ జాగృతి సంస్థ, కవిత రాజకీయ గుర్తింపుకు ప్రధాన



ఆధారంగా ఉంది. అయితే, కేటీఆర్ ఈ సంస్థను కవిత చేతిలో నుంచి లాగేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రక్రియలో భాగంగా, జాగృతి స్థాపనలో కీలక పాత్ర పోషించిన రాజీవ్ సాగర్, రాజారాం యాదవ్, మఠం బిక్షపతి వంటి నేతలను కేటీఆర్ రంగంలోకి దింపారు. ఈ నేతలు హైదరాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో కవితపై తీవ్ర విమర్శలు చేశారు. రాజీవ్ సాగర్, జాగృతి సంస్థలో కవితకు ఎలాంటి హక్కు లేదని, సంస్థ బీఆర్ఎస్‌కు అనుబంధంగా ఏర్పడిందని, దాని నిర్వహణకు తమకే అర్హత ఉందని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు కేటీఆర్ ఆధ్వర్యంలో జాగృతిని స్వాధీనం చేసుకునే ప్రయత్నంలో భాగమని స్పష్టమవుతోంది.కవిత బీఆర్ఎస్‌కు, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన వెంటనే జాగృతిలో చీలిక రావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కేటీఆర్ కవితను రాజకీయంగా ఒంటరిని చేయడానికి జాగృతి సంస్థను స్వాధీనం చేసుకోవడం ఒక కీలక అడుగుగా కనిపిస్తోంది. ఈ చీలిక జాగృతి సంస్థ భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చింది. కేటీఆర్ చర్యలు, బీఆర్ఎస్‌లో తన ఆధిపత్యాన్ని సుస్థిరం చేసుకోవడానికి, కవిత రాజకీయ ప్రభావాన్ని పూర్తిగా తగ్గించడానికి ఉద్దేశించినవిగా కనిపిస్తున్నాయి. జాగృతి సంస్థను స్వాధీనం చేసుకోవడం ద్వారా, కవిత రాజకీయ గుర్తింపును బలహీనపరచడం కేటీఆర్ లక్ష్యంగా ఉన్నట్లు తెలుస్తోంది. కేసీఆర్ ఆదేశాలకు కట్టుబడి ఉన్నామని రాజీవ్ సాగర్ వంటి నేతలు చెప్పడం, కేటీఆర్ వ్యూహంలో కేసీఆర్ మద్దతు ఉందనే సంకేతాన్ని ఇస్తోంది. ఈ నేపథ్యంలో, కేటీఆర్ చర్యలు బీఆర్ఎస్‌లో రాజకీయ నియంత్రణను తన చేతిలో ఉంచుకోవడానికి ఒక బలమైన ప్రయత్నంగా కనిపిస్తున్నాయి

# మైక్రో ఫైనాన్స్‌తో దోచేస్తున్నారు

**ఖమ్మం :** :పినపాక నియోజక వర్గం పా రిశ్రా మికంగా అభివృద్ధి చెందుతున్న ప్రాం తం ఇక్కడ పలుపరిశ్రమలు, సింగరేణి సంస్థ లున్నాయి. వేలాది మంది పేదలు ఆయా పరిశ్రమలలోకి పనులకు వెళ్తుంటారు. పేద, దిగువ మధ్య తరగతి, ఆదివాసి జనాభా గ ణనీయంగా ఉన్న ఏజెన్సీ ప్రాంత గ్రామాల పై మైక్రో ఫైనాన్స్ సంస్థలు గురి పెట్టాయి. పదేళ్ల క్రితం పేద కుటుంబాలను చిన్నా భి న్నం చేసిన సంస్థలు ఇటీవల కాలంలో తిరిగి మళ్లీ చాపకింద నీరులా తమ వ్యాపార కార్యక్రమాలనుమొదలు పెట్టాయి. దీంతో గ్రా మాల్లో మళ్లీ మైక్రో ఫైనాన్స్ (సూక్ష్మ వడ్డీ వ్యాపారం) పడగ విప్పుతూ అధిక వడ్డీలతో పేదలపై బుస కొడుతున్నాయి. అమాయక పేద ప్రజల అవసరాలే ఆసరాగా అధిక వడ్డీలకు రుణాలిచ్చి వారి నడ్డి విరుస్తున్నాయి. పోట పోటీగాపాగా.. అడ్డగోలు వసూళ్లు చేస్తున్నారు. స్పందన, కీర్తన,అన్నపూర్ణ ,బంధన్, ముథూట్, బజాజ్, పిన్ కే ర్, ఐఐ ఎఫ్ఎల్ ఇలా పేర్లు వేరైనా మైక్రో ఫైనాన్స్ వ్యాపారమే వారి లక్ష్యం. పదుల సంఖ్యలో గ్రామా లలో కార్యాలయాలను ఏర్పాటు చేసుకొని పాగా వేశాయి. అవి రూ.8 వేల నుంచి రూ .50 వేల వరకు మహిళలకు రుణాలు ఇస్తున్నాయి. పేద, మధ్య తరగతి జనాలే టార్గెట్ గా చేసి, ఐదు నుంచి పది మంది.సభ్యులతో గ్రూపులు ఏర్పాటు చేసి ఎలాంటి షూరిటీ లేకుండానే ఆధార్,పాన్ కార్డుల తోనే లోన్లు ఇస్తూనే దగాకు తెరలేపుతున్నాయి. ఒక సభ్యురాలికి రూ.50 వేలు అప్పు ఇచ్చే సమయంలోనే ప్రాసెసింగ్ ఫీజు, డాక్యుమెంటేషన్,ఇన్సూరెన్స్ పేర్లు చెప్పి రూ.2 వేల నుంచి రూ.4 వేల వరకు కోత పెడుతున్నాయి. అవసరాన్ని బట్టి వందకు రూ.3 నుంచి రూ.5 చొప్పున వడ్డీవసూలు చేస్తున్నాయి. కిస్తీ లేటైతే రోజుకు రూ. వంద చొప్పున ఫైన్ వసూలు చే స్తున్నాయి. దీంతో




పేదలు వాటిని ఆశ్రయించి అధిక వడ్డీలకు బలవుతున్నారు.కొన్ని మైక్రో ఫైనాన్స్ సంస్థలు అ మాయక మహిళలకు రుణాలు ఇచ్చి వారి నుంచి వాయిదాల రూపంలో వడ్డీ డబ్బులనుఅధికంగా వసూలుచేస్తున్నాయి. ఒకటి, రెండు రోజులు వడ్డీ చెల్లింపులు ఆలస్యమైతే పెద్ద మొత్తం లో జరిమానాలు విధిస్తూ వారి నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్నాయి. అధిక వడ్డీపై మహిళలు ప్రశ్నిస్తే సంస్థల ప్రతినిధులు దురుసుగా ప్రవర్తిస్తు, మహిళలను భయ భ్రాంతులకు గురిచేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రుణాలు తీసుకున్న వారితో పాటు గ్యారెంటీగా ఉన్న వారిని వేధింపులకు గురి చేయడంతో కొంత మంది వీరి ఆగడాలు భరించలేక గ్రామాలను వదిలి వెళ్లిన సంఘటనలువెలుగు చూస్తున్నాయి.

కొడుకు చదువు.. కూతురి విదేశీ విద్య.. లేక పెళ్లి ఇంకా ఆసుపత్రి ఖర్చులు.. లేదా పెట్టుబడులు అవసరం ఏదైనా ఆదుకోడానికి మేమున్నా మంటూ అండగా నిలుస్తారు. అవసరం ఎంతైనా సాయం చేస్తారు. వారం వారం చెల్లించాలంటూ సున్నితంగా చెబుతారు. వారి వలలో పడితే ఇక అంతే సంగతులు.. చెల్లింపు ల్లో ఏమైనా తేడా జరిగిందా పరువు గోవిందా.. కుటుంబం పరువు నిండా గంగలోకలిసి పోయినట్టే. ఇలా పరు వుకు భయపడి మళ్లీ వాళ్లదగ్గరే ఇంకొంచం పెద్ద మొత్తంలో వడ్డీకి తీసుకుని ఆ అప్పును తీర్చడానికి కొత్త అప్పు చేస్తూ , వాటికి వడ్డీలు ఆపైన చక్రవడ్డీలు అపరాధ రుసుంలుచెల్లిస్తూ చివరకు ఆర్థికంగా నష్టపోతున్నారు. సిబ్బంది వసూళ్ల కోసం తమ ప్రాంతాల్లోకి వస్తున్నారంటేనే రుణాలు తీసుకున్నవారు వణికిపోతు న్నారు.

ఇక్కడి గిరిజనంలో ఉన్న అమాయ కత్వాన్ని ఆసరా చేసుకుని తక్కువ వడ్డీ పేరిట అప్పులు అంటగట్టడం, ఆనక చెల్లించలేక సతమతమౌతున్న పరిస్థితుల్లో గ్రూపులో ఉన్న ఇతరుల నుంచి వత్తిడి పెట్టడం.. పరువు తీస్తా మంటూ బెదిరింపులకు పాల్పడడం షరా మామూలుగా మారింది. గతం లో ఈ మైక్రో ఫైనాన్స్ సంస్థలపై ప్రభుత్వం నిషేధం విధించి నప్ప టికీ.. మారిన పరిస్థితుల్లో సరళీ కరణ ముసుగులో మళ్లీ సూక్ష్మ రుణ సంస్థల వసూళ్ల పర్వం కొనసాగుతునే ఉంది. ఉన్నఫళం గా అప్పు ఇస్తుండడమేసమాన్యులు వీరి పాలి ట పడి బలై పోవడానికి మార్గంగాఉంది. ఏజెన్సీ ప్రాంతంలో ఎలాంటి అనుమతులులేకుండానే కోట్ల రూపాయల లావాదేవీలు జరుపుతూ స్థానికంగా గ్రామాల్లో బోర్డులు పెట్టి మరీ తమ కార్యకలాపాలు నిర్వహిస్తుండడం గమనార్హం.

## అందమైన ఆహారం వెనుక..
## అంతులేని కల్తీ ఆహార విక్రయం

**హైదరాబాద్ :** నోరూరించే రుచికర ఆహారం తిందామని హోటల్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు ఆశ్రయిస్తున్న ప్రజల ఆరోగ్య చెలగాటమాడుతూ వ్యాపారం నిర్వహిస్తూ సొమ్ములు చేసుకుంటున్నారు హోటల్లు ఫాస్ట్ ఫుడ్ నిర్వాహకులు. ఉప్పల్ నియోజకవర్గంలోని పెద్ద పెద్ద హోటల్ నుంచి చిన్న చిన్న హోటల్లు రెస్టారెంట్ ఫాస్ట్ సెంటర్లు అందరూ ఒకటే బాటగా నాణ్యత లేని ఆహార పదార్థాలు వంటకాలు తయారుచేసి అధిక ధరలకు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు మల్లాపూర్ నాచారం చిల్కానగర్ ఉప్పల్ ప్రాంతాలలో రోడ్ సైడ్ ఫుడ్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు కుప్పలు తెప్పలుగా ఎక్కడపడితే అక్కడ పెట్టి నాణ్యత లేని ఆహార పదార్థాలు తయారు చేస్తూ అనారోగ్యంతో చెలగాటమాడుతున్నారు. శుభ్రతను గాలికి వదిలేసి ప్రధానంగా మాంసాహారం విక్రయాలను నిర్వహించి హోటలు రెస్టారెంట్లు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. కొంతమంది యజమానులు లైవ్ లో మటన్ చీకులను స్వయంగా కొనుగోలు చేసి వాటిని తమ తమ హోటల్ రెస్టారెంట్ విక్రయిస్తూ 80 శాతం నిబంధనలు పాతర వేసి వంటకాలు తయారు చేస్తూ భోజనం భోజన ప్రియులకు షాక్ ఇస్తున్నారు.రంగు సాసులతో కలిపి వంటకాలు చూస్తూ వారి బిల్లు చెల్లించి వెళ్తున్నారు. పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు కల్తీ ఆహార విక్రయాలపై అటు జిహెచ్ఎంసి కానీ నిఘా పెట్టాల్సిన విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు కానీ వీటి జోలికి వచ్చిన దాఖలాలే లేవు. చనిపోయిన రోగాల బారిన పడిన గొర్రె మేక మాంస విక్రయాలు భారీ ఎత్తున జరుగుతున్నప్పటికీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వివరిస్తున్నారని ఆరోపలు సైతం వినపడుతున్నాయి. చనిపోయిన మేక కోడి మాంసాలను ఫ్రిజ్లో నిలువ నిలువ చేస్తూ ఆయా మటన్ చికెన్ లతోనే ఆహార వంటకాలు తయారుచేసి ప్రజల ఆరోగ్యంతో

## ట్యాంక్‌బండ్‌కు సీఎం రేవంత్..

-మొదటిపేజీ తరువాయి

సమాచారం ఇవ్వకుండా స్వయంగా ట్యాంక్‌బండ్‌కు సీఎం వచ్చినట్లు సమాచారం. నిమజ్జనాల నేపథ్యంలో అధికారులు చేసిన భద్రత ఏర్పాట్లను సీఎం పరిశీలించారు. అనంతరం ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని భక్తులను అడిగి తెలుసుకున్నారు.
సీఎం రేవంత్ రెడ్డి సాధారణ వ్యక్తిగా ట్యాంక్ బండ్ వద్దకు వచ్చి నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలించారు. రేవంత్ రెడ్డి రావడంతో భారీగా ప్రజలు తరలివచ్చారు. ప్రజలకు అభివాదం చేస్తూ.. ముందుకు కదిలారు. అత్యంత తక్కువ సంఖ్యలో భద్రత సిబ్బందితో.. మూడు కార్ల ఎస్కార్ట్‌తో సీఎం ట్యాంక్‌బండ్‌కు చేరుకున్నారు. నిమజ్జనం జరుగుతున్న తీరును అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. గణేశ్ నిమజ్జనాల సందర్భంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. వినాయక నిర్వాహకులు, ప్రజలు అధికారులకు సహకరించాలని సీఎం స్పష్టం చేశారు.

## హైదరాబాద్‌లో భారీ డ్రగ్స్ ఫ్యాక్టరీ గుట్టురట్టు

**హైదరాబాద్:** హైదరాబాద్ కేంద్రంగా భారీగా డ్రగ్స్ దందా వెలుగులోకి వచ్చింది. డ్రగ్స్ ఫ్యాక్టరీ గుట్టురట్టయ్యింది. 30 వేల కోట్లు విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్‌లో తయారు చేస్తున్న డ్రగ్స్‌ను దేశ, విదేశాలను సరఫరా చేస్తున్నట్లు మహారాష్ట్ర పోలీసులు గుర్తించారు. మేడ్చల్ కేంద్రంగా డ్రగ్స్ తయారుచేస్తున్న 13 మంది ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. మేడ్చల్‌లోని ఎండీ డ్రగ్స్ కంపెనీని పోలీసులు సీజ్ చేశారు. అత్యంత ప్రమాదకరమైన ఎక్స్‌టీసీ, ఎక్స్‌టీసీ మోలీ డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 32 వేల లీటర్ల రా మెటీరియల్‌ను మహారాష్ట్ర పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గత నెలలో మహారాష్ట్ర పోలీసులకు విదేశీయుడు పట్టుబడ్డాడు. విదేశీయుడు ఇచ్చిన సమాచారంతో మహారాష్ట్ర పోలీసులు దర్యాప్తు చేపట్టారు. విదేశీయుడి నుంచి రూ.25 లక్షల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. పక్కా సమాచారంతో మేడ్చల్‌లో క్రైమ్ బ్రాంచ్ దాడులు చేసింది. వెయ్యి కిలోల కెమికల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సప్లయర్లు, మాన్యుఫాక్చరర్లు , డిస్ట్రిబ్యూటర్లు కలిసిన భారీ నెట్‌వర్క్‌ని మహారాష్ట్ర పోలీసులు ఛేధించారు.

## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం

-మొదటిపేజీ తరువాయి

శ్రీహరి, స్థానిక శాసన సభ్యులు తుది మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమాన్ని జోడేద్దుల వలె ముందుకు తీసుకువెళుతున్నామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్లు ఎవరిది, ఏ స్థాయిలో ఉందో చూసి వెంటనే లబ్ధిదారుని ఖాతాలో ప్రతి సోమవారం డబ్బులు జమచేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ దేశానికి కాంగ్రెస్ శ్రీరామరక్ష అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్న ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వమని చెప్పారు. రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్క నిరుపేద కుటుంబం స్వంత ఇల్లు లేదు అని బాధపడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామనీ చెప్పారు. రాష్ట్రంలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 5.00 లక్షల చొప్పున రూ. 22,500 కోట్ల నిధులు మంజూరు చేశామని పేర్కొన్నారు.

## కుటుంబ బంధంలో దళపతి?

-మొదటిపేజీ తరువాయి

పేగు బంధంతోటే ఆయన కఠిన చర్యలు తీసుకోలేకపోతున్నారని ఖచ్చితంగా అర్థం చేసుకోవచ్చు. మిగిలిన నేతలను పార్టీకి పంపించిన కేసీఆర్ కవిత విషయంలో ఒక అడుగు వెనక్కు వేసినట్లే అవుతుంది... నిజానికి ఇకపై ఏ జరిగే ఎన్నికల్లోనైనా బీఆర్ఎస్ దే విజయం అని భావించారు. తాను ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో ఉన్నప్పటికీ తనపట్ల ఆదరణ, ఇమేజ్ చెక్కు చెదరలేదని నమ్మారు. కానీ కవిత ఇష్యూతో ఆ నమ్మకం సడలిపోయింది. ఒకవైపు అనారోగ్యం, మరొకవైపు కుటుంబ పరంగా పార్టీలో తలెత్తిన విభేదాలు కేసీఆర్ ను మరింత కుంగదీస్తున్నాయనే అనుకోవాలి. ఈ ఘటన కేవలం కుటుంబంతో సరిపోదన్నది ఆయనకూ తెలుసు. భవిష్యత్ లో నేతలు ఎవరూ తనను కేర్ చేయరన్న విషయమూ ఆయనకు అర్థం అయింది. పార్టీ పై పట్టు చేజారిపోతున్నట్లే కనిపిస్తుంది. కఠిన నిర్ణయం తీసుకోలేక.. చూస్తూ ఉండలేక ఫామ్ హౌస్ లోనే గులాబీ బాస్ మదనపడుతున్నాడు. తెలంగాణలో ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి ఆటోమేటిక్ గా తన వైపునకు మళ్లుతుందని, విజయం తథ్యమని భావించారు. అందుకే ఆయన అసెంబ్లీ సమావేశాలకు కూడా హాజరు కాకుండా దూరంగా ఉన్నారు. కానీ కల్వకుంట్ల కవిత కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని చెప్పడంతో ఉన్న ఇమేజ్ అంతా ఒక్కసారిగా పడిపో?యింది. హరీశ్ రావు, సంతోష్ రావుల కన్నా కేసీఆర్ కే ఈ విషయంలో ఎక్కువ చెడ్డపేరు వచ్చిందని చెప్పాలి. కల్వకుంట్ల కవితను తొలినాళ్లలోనే కంట్రోల్ చేసి ఉంటే ఇంత నష్టం జరిగి ఉండకపోవచ్చని ఆ పార్టీ నేతలే చెబుతున్నారు. శృతి మించిపోయే వరకూ వేచి ఉండటంతో జరగాల్సిన నష్టం జరిగిపోయిందని, దీని నుంచి బయటపడటం ఇక కష్టమేనని అంటున్నారు నిజానికి కవిత ఆరోపించినట్లుగా కేసీఆర్ ఎవరి మాట వినరు. ఎవరో చెబితే ఆయన తన నిర్ణయాన్ని అమలు పర్చే రకం కాదు. తనకంటూ ఒక ఆలోచన ఉంటుంది. ఆ ఆలోచన ప్రకారమే కేసీఆర్ వెళతారు. హరీశ్ రావు కానీ, సంతోష్ రావు కానీ, జగదీశ్ రెడ్డి కానీ ఆయన నిర్ణయాలను అమలు పర్చేవారే. అంతే తప్ప ఆయనను ప్రభావం చేసే శక్తి ఎవరికీ లేదు. అందుకే కవిత చేసిన వ్యాఖ్యల్లో ఆయనను ఎవరో మభ్యపెడుతున్నారని కానీ, లోబర్చుకున్నారని కానీ తెలంగాణ సమాజం భావించే పరిస్థితి ఉండదు. రక్తపు చుక్క పడకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న కేసీఆర్ రక్త సంబంధంతో ఇప్పుడు తన పార్టీకే ముప్పు తెచ్చుకున్నారన్న కామెంట్స్ బలంగా వినిపిస్తున్నాయి.

## వణికిస్తున్న విషజ్వరాలు

నిజామాబాద్, సెప్టెంబర్ 5, (న్యూస్ పల్స్)

కామారెడ్డి జిల్లాలో డెంగ్యూ పంజా విసురుతుంది. మరోవైపు చిన్నారులకు సర్ది దగ్గు వైరల్ జరాలతో సతమతమవుతు న్నారు. జిల్లా కేంద్ర ఆస్పత్రి ఉన్న సరిపడ మందులు కూడా అందుబాటులో ఉండడం లేదు. మరోవైపు వైద్య సేవలు కంటి తుడుపు చర్యలుగా చేపడుతున్నారని రోగులు ఆరోపిస్తున్నారు. ప్లేట్ ప్లేట్లు తగ్గి ఆసుపత్రుల పాలవుతున్నారు.సరైన అవగాహన లేక వ్యాధి బారిన పడుతున్నారని వైద్యులు అంటున్నారు. ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటే వైరల్ పేవర్, డెంగ్యూ, గూనియా లాంటి ప్రాణాంతక వ్యాధులు దరిచేరవని వైద్యులు పేర్కొంటున్నారు. ప్రభుత్వాసుపత్రులకు వస్తున్న రోగులను కొందరు వైద్యులు ప్రైవేట్ క్లినిక్లు ఏర్పాటు చేసుకొని అక్కడికి రెఫర్ చేస్తున్నట్లు రోగుల ఆరోపిస్తున్నారు.కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద ప్రభుత్వ ఆసుపత్రిలో డెంగ్యూ బారిన పడి రోగులు చికిత్స పొందుతుండగా మరి కొంతమంది రోగులు ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు సమయానికి రావడంలేదని రోగు లు ఆరోపిస్తున్నారు. వచ్చిన రోగులకు వైద్య సేవలను కంటి తుడుపు చర్యగా సేవలందిస్తున్నారని రోగులు పేర్కొంటున్నారు. ప్రైవేట్ క్లినిక్ ఏర్పాటు చేసుకొని ఎక్కువ శ్రద్ధ ప్రైవేట్ ఆస్పత్రులపైనే వైద్యులు మొగ్గు చూపుతున్నారని రోగుల ఆరోపిస్తున్నారు. ప్రతిరోజు కామారెడ్డి జిల్లా కేంద్ర ఆస్పత్రికి ఓపి రోగులు 500 వరకు వస్తుండగా అడ్మిట్ మాత్రం 50 వరకు మాత్రమే రోగులు చేరుతున్నారు.మిగతా రోగులు ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్సలు పొందుతున్నారు. ప్రైవేట్ ఆస్పత్రి లలో ప్రైవేటు పరీక్షలు చేయిస్తూ వేల రూపాయలు దండుకుంటున్నారు. ఒక్కో పరీక్ష కు 50 శాతం డబ్బులు రేపర్ చేసిన వైద్యునికి మిగతా 50 శాతం డబ్బులు పరీక్ష కేంద్రం నిర్వాహకులకు పంచుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. పర్యవేక్షిం చాల్సిన వైద్యాధికారులు పట్టించుకోకుండా నెలసరి మామూ ళ్లకు అలవాటు పడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం డెంగ్యూ, చికెన్ గున్యా, సర్ది ,దగ్గు, వైరల్ ఫీవర్లతో ప్రజలు సతమతమవుతున్నారు. ప్రభుత్వాసుపత్రులతో పాటు ప్రైవేట్ ఆస్పత్రిలో సైతం రోగులు కిటకిటలాడుతున్నారు. సీజనల్ వ్యాధులు అంటూ వైద్యులు చెప్తున్నారు.

# సంపాదకీయం

## తాతాబామ్మల వెలుగు జిలుగులు

మన జీవితంలో ప్రముఖ పాత్రను పోషించే నిన్నటితరం నేతలు నేటి మన తాతాబామ్మలు. మన కుటుంబానికి వారే కనిపించని తల్లి వేర్లు.మన కుటుంబ వృక్షానికి శిఖరాగ్రంలో వారు ఉన్నారు. గ్రాండ్‌పేరెంట్స్ లేదా తాత, బామ్మలు గత తరం పౌర సమాజ యంత్ర ఇంధనాలు. నిన్నటి జయాపజయాలకు వారే పునాదులు. ఒక వ్యక్తి తల్లితండ్రుల తల్లిదండ్రులను తాత బామ్మలుగా ముద్దుగా పిలుస్తాం. తండ్రి గారి తండ్రి లేదా తల్లి గారి తండ్రిని తాత అని పిలుస్తాం. అలాగే తండ్రి గారి తల్లి (నానమ్మ) లేదా తల్లి గారి తల్లిని (అమ్మమ్మ) బామ్మ అని అంటున్నాం. వీరినే గ్రాండ్‌పేరెంట్స్ అని ఆంగ్లంలో వ్యవహరిస్తున్నాం. మీ పిల్లలు మీ తల్లితండ్రులకు మనుమలు లేదా మనుమరాళ్లు (గ్రాండ్ చిల్డ్రన్) అవుతారని మనకు తెలుసు. తాత, బామ్మలతో మనుమలు లేదా మనుమరాళ్లతో విడదీయరాని సంబంధం ఏర్పడుతుంది. నేటి డిజిటల్ న్యూక్లియర్ ఫ్యామిలీ కాలంలో తాతాబామ్మలకు దక్కవలసినంతగా ఆదరణ, ప్రేమ, ఓదార్పు అందడం లేదు. తాతాబామ్మలతో మనుమలు, మనుమరాళ్లు అత్యంత చనువుగా, రక్త సంబంధంతో ఏకమై పోతారు. గతంలో కుటుంబ పెద్దలుగా భారాన్ని మోసి, బాధ్యతగా వారి ఎదుగుదలకు జీవితాలను దారపోసి వృద్ధాప్యంలో తాతాబామ్మలుగా ఎవరికీ పట్టని, గిట్టని ముసలి వాళ్ల వలె దీనంగా బతుకులను కొనసాగిస్తున్న తాతాబామ్మలకు ప్రేమను పంచడం, వారి బాగోగులు పట్టించుకోకపోవడం, వారి పట్ల తర్వాత తరానికి వారి పాత్రను అవగాహన కల్పించడం, అవసర సమయాల్లో వారికి ఊతకర్రలుగా మఆరడం, వారికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలపడం లాంటి కార్యక్రమాలను నిర్వహించడానికి ప్రచి ఏట కార్మికపు దినం (సెప్టెంబర్ తొలి సోమవారం) తర్వాత వచ్చే తొలి ఆదివారం రోజున, అనగా 07 సెప్టెంబర్ 2025న "జాతీయ తాతబామ్మల దినోత్సవం (నేషనల్ గ్రాండ్‌పేరెంట్స్ డే)" పాటించడం 1960ల్లో ప్రారంభం అయ్యింది. జాతీయ గ్రాండ్‌పేరెంట్స్ దినోత్సవాన్ని ప్రారంభించిన మరియన్ లుసైల్-మాక్ క్వేడ్ దంపతులకు 14 మంది సంతానం, 43 మంది మనుమలు-మునుమరాళ్లు, 10 ముని మనుమలు-మనుమరాళ్లు, ఒక ముని ముని మనుమడు-మనుమరాలు ఉన్నారు. ఈ దినోత్సవం రోజున మన తాతబామ్మలతో కలిగి గడపడం, పిక్నిక్‌కు వెళ్లడం, గత గుర్తులను నెమరు వేసుకోవడం, దూరంగా ఉన్నట్లు అయితే గిఫ్టులా లేదా కార్డులను పంపించడం, వారి దీవెనలను తీసుకోవడం, వారిని సంతోష పెట్టే కార్యాలు నిర్వహించడం, వారు చెప్పిన కథలను గుర్తు చేసుకోవడం, వారి అనుభవాలతో మన జీవన గమనాలను నిర్దేశించుకోవడం, వారితో ఫోటోలు దిగడం, వారి ఆరోగ్యాలను తెలుసుకోవడం పట్ల ఆసక్తి చూపడం, మనుమలు-మునుమరాళ్లు లేని తాతాబామ్మలతో కొంత కాలం గడపడం లాంటి సత్కార్యాలు చేపట్టవచ్చు. అపార మనుభవం పునాదిగా మన తాతాబామ్మలు మనకు అవసరమైన సమయాల్లో మంచి సూచనలు, జాగ్రత్తలు, మార్గ నిర్దేశాలు చేస్తారు. తమ అపార వివేకం, జయాపజయాల అనుభవంతో కుటుంబానికి సురక్షిత గమనాన్ని చూపగలరు. నిన్నటి "సూపర్ హీరోలు" నేటి మన గ్రాండ్‌పేరెంట్స్. తాతాబామ్మలతో మనుమలు-మునుమరాళ్లకు విడదీయరాని బేషరతు ప్రేమ, అనుబంధం, ఆప్యాయతలు ఉంటాయి. తాతాబామ్మలతో మనుమలు-మనుమరాళ్లు చేసే ఆలింగనాల్లో పవిత్ర ప్రేమ ఇమిడి ఉంటుంది. తాతాబామ్మలు చెప్పే చిట్టిపొట్టి కథలు మనుమలు-మనుమరాళ్లకు రేపటి జీవిత పాఠాలు. వారు చెప్పే నీతి కథలు, ఆసక్తికర అంశాలు రేపటి తరానికి వ్యక్తిత్వ వికాస పాఠాలుగా మారిపోతాయి. తాతాబామ్మలకు మనం ఊత కర్ర కావాలి. మనం కాలు జారినపుడు వారు మనకు ధైర్యాన్ని నూరి పోస్తారు. నేటి మనుమలు-మనుమరాళ్లు వారి వారి తాతాబామ్మలకు అపరిమిత ప్రేమ, ఆదరణ, గౌరవం అందజేయాలని మరువరాదు. తాతాబామ్మలను కలిగి ఉండడం ఓ అదృష్టం. వారు మన కుటుంబానికి అనుభవ పాఠాలు నేర్తుతారు. వారిని సంతోష పెట్టడం మన కనీస కర్తవ్యం. వారిని ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బంది పెట్టరాదు. నేటి తండ్రి రేపటి తాత అని, నేటి మనుమలు రేపటి తండ్రి అని మరువరాదు. తాతాబామ్మలు అత్యుత్తమ గుణగణాలు, నైతికత, మానవీయ విలువలను ప్రేమగా, అవలీలగా, ఉచితంగా, ఆసక్తికరంగా నేర్పే మేధావులు అని గుర్తుంచుకోవాలి. నేటి పిల్లల ఎదుగుదలలో తాతాబామ్మల పాత్ర అనిర్వచనీయం. భారత్‌లో పెళ్లిళ్లు త్వరగా చేయడం వల్ల 50 ఏండ్లకే తాతాబామ్మలుగా మారుతున్నారు. న్యూక్లియర్ కుటుంబాల సంస్కృతి పెరగడంతో తాతాబామ్మలు ఎవరికీ కాని వారు అవుతున్నారు, ఆర్థిక ఇబ్బందుల్లో సతమతం అవుతున్నారు. నిరాదరణకు గురి అవుతున్నారు. బలవంతంగా అనాథాశ్రమాల్లో చేరుతున్నారు. వారి సంతానం నుంచి దూరం అవుతున్నారు. చివరి రోజుల్లో శోక సముద్రంలో మునిగి ఊపిరాడక శ్వాస వదులుతున్నారు. ఏ విధంగా ప్రవర్తించినా తాతాబామ్మలకు ముడనుమలు-మనుమరాళ్లు చిట్టి పొట్టి యువ రాజులు, యువ రాణులే అని గమనించాలి. తాతాబామ్మలను గుండెల్లో పెట్టుకొని చూసుకోవాలి. వారి జీవిత చర్మ అంకం సుఖ సంతోషాలతో కొనసాగే విధంగా చూసుకోవాలి.

# ఖగ్రాస రాహుగ్రస్త చంద్రగ్రహణం విశేషం

ఖగ్రాస రాహుగ్రస్త చంద్రగ్రహణం భాద్రపద పూర్ణిమ ఆదివారం సంభవించ బోయే విశేషమైన ఆకాశ సంఘటన. మనిషి ఆకాశాన్ని పరిశీలించడం ప్రారంభించిన నాటి నుండి చంద్రుడు అతనికి రహస్య మయమైన ఆకర్షణగా నిలిచాడు. పౌర్ణమి రోజున చంద్రుడు సంపూర్ణ కాంతితో మెరిసి పోతాడు. అయితే కొన్ని సందర్భాల్లో భూమి నీడలోకి ప్రవేశించి నల్లటి లేదా ఎర్రటి వర్ణంతో మారిపోతాడు. అదే చంద్రగ్రహణం. భూమి, సూర్యుడు, చంద్రుడు ఒకే రేఖలో చేరినప్పుడు భూమి నీడ చంద్రునిపై పడుతుంది. సూర్యుడికి, చంద్రుడికి మధ్యగా భూమి వెళ్ళినప్పుడు, భూమి నీడ చంద్రుడిని పూర్తిగా కప్పివేస్తుంది. చంద్రుడు పూర్తిగా భూమి నీడలో మునిగితే దాన్ని ఖగ్రాస చంద్రగ్రహణం అంటారు. ఈ సమయంలో చంద్రుడు రక్తవర్ణంలో మెరిసిపోతాడు. దీనిని రక్త చంద్రుడు లేదా బ్లడ్ మూన్ అని పిలుస్తారు. 2025 సెప్టెంబర్ 7 ఆదివారం భాద్రపద పూర్ణిమ రోజున జరిగే ఈ ఖగ్రాస చంద్ర గ్రహణం భారత దేశంలో పూర్తిగా దర్శనమిస్తుంది. భారత ఖగోళ పరిశోధన మండలి గణనల ప్రకారం ఈ గ్రహణం ఈ గ్రహణం రాత్రి 9 గంటల 58 నిమిషాలకు భారత కాల మానం ప్రకారం ప్రారంభమవుతుంది.పాక్షిక గ్రహణం ప్రారంభం: సెప్టెంబర్ 7, 2025, రాత్రి 9:57:05 గంటలకు, గరిష్ట గ్రహణం (శిఖరం): సెప్టెంబర్ 7, 2025, రాత్రి 11:41:50 గంటలకు, పాక్షిక గ్రహణం ముగింపు: సెప్టెంబర్ 8, 2025, తెల్లవారు జామున 1:26:35 గంటలకు. భారత దేశంలోని వివిధ ప్రాంతాల నుండి పూర్తిగా కనిపిస్తుంది. గ్రహణ వేధ ప్రారంభం: సెప్టెంబర్ 7, 2025, మధ్యాహ్నం 12:57:05 గంటలకు, పిల్లలు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారికి గ్రహణ వేధ: సెప్టెంబర్ 7, 2025, సాయంత్రం 6:57:05 గంటలకు, గ్రహణ వేధ ముగింపు: సెప్టెంబర్ 8, 2025, ఉదయం 5:20:00 గంటలకు... ఈ సమయాలు దేశవ్యాప్తంగా స్వల్ప తేడాలతో కనిపిస్తాయి. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్, విశాఖపట్నం వంటి ప్రధాన నగరాల్లో ఈ గ్రహణం స్పష్టంగా దర్శనమిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా ఇది ఆసియా, ఆస్ట్రేలియా, ఆఫ్రికా, యూరప్, దక్షిణ అమెరికా ప్రాంతాల్లో కనిపించనుంది. ముఖ్యంగా భారత దేశం, శ్రీలంక, నేపాల్, ఆస్ట్రేలియా, ఆఫ్రికా తూర్పు దేశాల్లో సంపూర్ణ ఖగ్రాసం స్పష్టంగా వీక్షించవచ్చు. అమెరికా ఖండంలో మాత్రం భాగంగా మాత్రమే కనిపిస్తుంది. చంద్ర గ్రహణం పూర్వాభాద్ర, శతభిషా నక్షత్రాలలో శనీశ్వరుడు అధినేత అయిన కుంభ రాశిలో ఏర్పడనుంది. ఈ నేపథ్యంలో చంద్ర గ్రహణాన్ని కుంభ, సింహ రాశుల వారు గ్రహణాన్ని





చూడకుండా ఉండటం మంచిది. చరిత్రలో చంద్ర గ్రహణాలు అనేక సందర్భాల్లో మానవ జీవనాన్ని ప్రభావితం చేశాయి. 1504 జనవరి 29న క్రిస్టోఫర్ కొలంబస్ జమైకాలో స్థానికులను ప్రభావితం చేసేందుకు చంద్ర గ్రహణాన్ని ఉపయోగించాడు. 1910 ఫిబ్రవరిలో హేలీ ధూమ కేతువు సమీపంలో ఉన్నప్పుడు సంభవించిన చంద్రగ్రహణం ప్రపంచ వ్యాప్తంగా భయాందోళనలు కలిగించింది. 2018 జూలై 27న 21వ శతాబ్దంలోనే అతి దీర్ఘమైన ఖగ్రాస చంద్రగ్రహణం జరిగి 1 గంట 43 నిమిషాలపాటు కొనసాగింది. 2022 నవంబర్ 8న జరిగిన చంద్రగ్రహణం ఆసియా, ఆస్ట్రేలియా, అమెరికాలో అద్భుతంగా కనిపించింది. దాదాపు 100 సంవత్సరాల తర్వాత పితృపక్షం ప్రారంభం వేళ చంద్ర గ్రహణం ప్రారంభమవుతుంది. పురాణాల ప్రకారం సముద్ర మథనంలో అమృతాన్ని దొంగిలించిన రాహువు విష్ణువు సుదర్శన చక్రముతో శిరస్సు కోల్పోయి గ్రహ శక్తులుగా మారాడు. అప్పటి నుండి రాహువు సూర్యుడు, చంద్రుణ్ణి తరచుగా గ్రహిస్తూనే ఉంటాడని విశ్వాసం. అందువల్ల చంద్ర గ్రహణం రోజున ఉపవాసం చేయడం, మంత్ర జపం చేయడం, స్నానం చేసి దానం చేయడం శ్రేయస్కరమని శాస్త్రోక్తం. తులసి ఆకులు ఆహారంలో వేసి భద్ర పరచడం, గ్రహణ సమయం మొత్తం విష్ణు నామస్మరణ చేయడం పుణ్యప్రదమని స్మృతులు చెబుతున్నాయి. పితృ దేవతలకు తర్పణం చేయడం కూడా విశేష ఫలప్రదం. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం చంద్ర గ్రహణం రాశులపై ప్రభావం చూపుతుంది. కర్కాటక, మకర రాశుల వారికి ఇది శుభప్రదమని, మిథున, ధనుస్సు రాశుల వారికి ఆర్థిక, మానసిక ఒత్తిడులు తలెత్తవచ్చని విశ్లేషణలు ఉన్నాయి. వృషభ, తుల, వృశ్చిక, కుంభ రాశుల వారికి మిశ్ర ఫలితాలు ఉంటాయి. అయితే భక్తి, జపం, ధ్యానం ద్వారా ప్రతికూలతలు తగ్గుతాయని విశ్వాసం. శాస్త్రీయంగా చంద్ర గ్రహణం ఖగోళ శాస్త్రవేత్తలకు పరిశీలనకు అరుదైన అవకాశం. టెలిస్కోపులతో చంద్రుని వర్ణ మార్పులను, భూమి వాతావరణ ప్రభావాలను అధ్యయనం చేస్తారు. చంద్రగ్రహణం భూమి వాతావరణ స్థితిగతులను అంచనా వేసే సహజ పరిశోధన. మొత్తానికి 2025 భాద్రపద పూర్ణిమ ఆదివారం సంభవించే ఖగ్రాస రాహు గ్రస్త చంద్రగ్రహణం శాస్త్రపరంగా అరుదైన దృశ్యం, పురాణ దృష్టిలో రాహు చంద్రుని కల్పిత సంగ్రామం, ధార్మికంగా పుణ్యకర సమయం, జ్యోతిష్య పరంగా గణనీయమైన ప్రభావం కలిగిన సందర్భం. గ్రహణాలు ఆసక్తికరమైన ఖగోళ సంఘటనలు అయినప్పటికీ, చంద్రగ్రహణం కేవలం ఆకాశపు నీడ మాత్రమే కాదు, అది శాస్త్రం, పురాణం, ధర్మం, సంస్కృతి అన్నింటినీ మిళితం చేసే అపూర్వమైన అనుభవం.

# అజరామరాలు... ఉషశ్రీ పురాణ వ్యాఖ్యానాలు

తెలుగు వారికి పరిచయం అక్కర్లేని పేరు ఉషశ్రీ. తెలుగునాట ప్రఖ్యాతి గాంచిన రేడియో వ్యాఖ్యాతగా, సాహిత్య రచయితగా, తమ రామాయణ భారత ప్రవచనాల ద్వారా తెలుగుసీమలో ఉషశ్రీ అందరికీ సుపరిచితులు. ఆప్పట్లో ఆయన గొంతుని, మాట సరళిని గుర్తు పట్టలేని తెలుగు శ్రోతలు లేరంటే అది అతిశయోక్తి కానేకాదు. ధర్మ సందేహాలు అనే పదబంధం వినబడితే ఉషశ్రీ గుర్తుకు రాక మానరు. ఆకాశవాణి ద్వారా ఆ కార్యక్రమాన్ని అంతగా ప్రాచుర్యం గావించారు ఉషశ్రీ. పురాణ ప్రవచనంలోనే కాక ప్రత్యక్ష వ్యాఖ్యానాల లోనూ తెలుగు శ్రోతలపై చెరగని ముద్ర వేసిన 'గళగంధర్వుడు' ఉషశ్రీ. తెలుగు దేశంలో రేడియో స్వర్ణయుగ వైభవాన్ని శిఖరస్థాయికి చేర్చిన దిగ్గంతులలో అగ్ర తాంబూలం ఆయనదే అనడం అతిశయోక్తికాదు. ఉషశ్రీ (మార్చి 16, 1928 - సెప్టెంబరు 7, 1990) అసలు పేరు పురాణపండ సూర్యప్రకాశ దీక్షితులు. ఈయన పశ్చిమ గోదావరి జిల్లా కాకరపర్రు అగ్రహారంలో 1928 (ప్రభవ తెలుగు సంవత్సరం) సంవత్సరం మార్చి 16 (ఫాల్గుణ బహుళ త్రయోదశి) న జన్మించారు. తండ్రి ఆయుర్వేద వైద్యులు పురాణపండ రామూర్తి, తల్లి కాశీ అన్నపూర్ణ. వారికి నలుగురు సంతానం. డాక్టర్ గాయత్రి, పద్మావతి, వైజయంతి, కళ్యాణి.జాతీయోద్యమ సమయంలో కాకినాడలో కాంగ్రెస్ పార్టీకి ప్రతినిధిగా పని చేశారు. ఉభయ గోదావరి జిల్లాల్లో అనేక వేదికల ద్వారా రామాయణం, మహాభారతం మహాభాగవతం ప్రవచనం చేశారు. ఆకాశవాణిలో పని చేస్తున్నప్పుడు భారత, రామాయణ, భాగవతాలను ప్రతి వారం సీరియల్‌గా చెపుతూ, అశేష తెలుగు శ్రోతలను ఉర్రూత లూగించారు. పురాణాలను పుక్కిట పట్టిన సాహితీ ద్రష్ట. రామాయణ భారతాలు పనికిమాలిన గ్రంథాలు అని నిరసించే హేతు వాదులనూ, అవి పరమ పవిత్రమయిన మత గ్రంథాలు అని గుడ్డిగా ఆరాధించే చాందసులను ఇద్దరినీ సమానంగా నిందించి, ఈ రామాయణ భారతాలు మానవజాతి సర్వకాలాల లోనూ సుఖశాంతులతో మనుగడ సాధించడానికి అవసరమయిన విశేషాలను అందించే గ్రంథాలు మాత్రమే అనీ, అందుచేతనే ఇవి ఇన్నివేల సంవత్సరాలు జీవించ గలిగాయనీ ఉషశ్రీ స్పష్టం చేశారు. రేడియోలో ఉషశ్రీగా పేరొందక ముందు కవిత్వం, గేయాలు, యక్షగానాలు, ఎన్నో కథలు, నవలికలు రాసారు. ఎమెస్కో వారు కూడా ఎన్నో ప్రచురించారు. రేడియోలో వార్తలు కూడా చెప్పేవారు. రేడియో నాటకాలు రాసేవారు. రేడియో నాటకాల్లో పాల్గొనేవారు. 1973 లో రేడియోలో భారత ప్రవచనం ప్రారంభించాడు. ఉషశ్రీ పురాణ ప్రవచనాలు వారానికి ఒకసారి ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు వచ్చేది. అప్పట్లో, దూరదర్శన్ లేదు. ఉషశ్రీ పురాణ ప్రవచనాలు వారానికి ఒకసారి ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు వచ్చేది. ఆయన ఉచ్చారణ ఎంత గంభీరమో, రచనా శైలి కూడా అంతటి నారికేళపాకంగా ఉండేది. శ్రోతలు రేడియోల ముందు నుండి కదలక ఉండేవారు. భగవద్గీతను, సుందరాకాండను పండిత పామరులను అలరించేలా, అందరికీ అర్థమయ్యేలా చేశారాయన. ధర్మసందేహాల కార్యక్రమం రేడియోలో వస్తూంటే పండిత పామరులనే బేధాల్లేకుండా రేడియోకి అతుక్కుని పోయేవారు. అయన కార్యక్రమం ప్రారంభం అయినంటే, రిక్షా కార్మికులు మొదలుకొని, రోడ్లపై నడిపేవారు కూడా ఆగి, రేడియో ఉన్న షాపు వద్ద విని వెళ్ళేవారు. రోడ్లపై జనసంచారం ఉండేది కాదు. నేటి క్రికెట్ మాచ్ కి మించిన ప్రజాదరణ పొందిన కార్యక్రమం అది. మొదట శనివారం నాడు పది నిమిషాల కార్యక్రమంగా మొదలై తరువాత శ్రోతల కోరికపై అరగంట, ఆ తర్వాత ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు మార్చక తప్పలేదు. ఉషశ్రీ వాణి, ప్రత్యేకమైన బాణీ శ్రోతల్ని యెంతగా ఉర్రూత లూగించేవంటే వ్యాసపీఠం ప్రసారాల్ని నిలిపి వేసినప్పుడు రెడియో స్టషన్ యెదుట ధర్నాలు కూడా జరిగేవి. ఉషశ్రీ స్వరానికి వున్న పాపులారిటీకి అది మచ్చు తునక. దీన్ని బట్టి ఆయన కార్యక్రమాలు శ్రోతలను ఎంతగా ప్రభావితం చేశాయో స్పష్టం అవుతున్నది. 1979 లో పి.వి.ఆర్.కె ప్రసాద్ తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా ఉన్నపుడు ఉషశ్రీ చేత భాగవతం రాయించి పాతికవేల ప్రతులు ముద్రింప జేసి అతి తక్కువ ధరలో భక్తులకు అందించారు. అయితే ఆయన రెండున్నర రూపాయలకు విక్రయించే చర్యలు గైకొనగా, తర్వాత వచ్చిన అధికారులు తొమ్మిది రూపాయలకు పెంచారు. భారతం, రామాయణాలు కూడా పదివేల ప్రతులు ముద్రించి కృష్ణా పుష్కరాల సమయంలో విడుదల చేశారు. దైవభక్తి, దేవుడిమీద అచంచల విశ్వాసం, జాలి, దయ, కరుణ, సున్నితత్వం, సేవా దృక్పథం, ఆపదలో ఉన్నవారికి సాయం చేయడం ఆయన స్వభావం. ఆయన తనకు మాత్రమే తెల్సి ఇంకెవ్వరికీ చెప్పకుండా చేసిన సాయాలు, దానాలెన్నో. మానవ విలువలు, సంబంధాలకు ఎంతో విలువ నిచ్చేవారు. 1986-90ల మధ్య ఆంధ్రజ్యోతి, స్వాతి వారపత్రికలలో ఉషశ్రీ పాఠకుల ధర్మసందేహాలకు సమాధానాలు కార్యక్రమం నిర్వహించారు. వీరకాకాని అంతిమ యాత్ర, భారత మాజీ రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ప్రారంభించిన రాజమండ్రి - కొవ్వూరు మధ్య గోదావరి నదిపై నిర్మించిన రోడ్ - కమ్ రైలు వంతెన ప్రారంభోత్సవం, భద్రాద్రి రామయ్య కల్యాణం, కృష్ణా పుష్కరాల సందర్భంగా తొలి ప్రత్యక్ష వ్యాఖ్యానం లాల్ బహదూర్ శాస్త్రి హైదరాబాద్ పర్యటన సందర్భంగా చేసిన ప్రత్యక్ష వ్యాఖ్యానం, తదితరాలు ఆయన వాగ్ధాటి, సమయస్ఫూర్తి, విషయ పరిజ్ఞానం, సమయోచిత సందర్భానుసార పద ప్రయోగ ప్రతిభకు నిదర్శనంగా నిలిచాయి. రాజాజీ ప్రసంగాలను అనువదించారు.

# సహ్యాద్రి ఒడిలో సజీవ చిత్రపటం

తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాలోని సహ్యాద్రి పర్వత పంక్తుల మధ్య సాగే కుంటాల జలపాతం ప్రకృతి వైభవానికి ప్రతీకగా నిలుస్తుంది. నేరడిగొండ మండలంలోని కుంటాల గ్రామ సమీపంలో గోదావరి ఉపనది కడెం నది పై ఏర్పడిన ఈ జలపాతం రాష్ట్రంలోనే అత్యంత ఎత్తైనదిగా గుర్తింపు పొందింది. జిల్లా కేంద్రం ఆదిలాబాద్ నుండి సుమారు అరవై కిలోమీటర్ల దూరంలో, జాతీయ రహదారి 44కు సమీపంలో ఉండటంతో పర్యాటకులకు చేరుకోవడం సులభమే. సుమారు 45 మీటర్ల ఎత్తు నుంచి జలపాతంలా కురిసే నీటి ప్రవాహం ఘోషిస్తూ కిందకు జారిపడే దృశ్యం అందరినీ ఆకట్టుకుంటుంది. ఈ ప్రాంతానికి శకుంతల, దుష్యంతుల పురాణ కథతోనూ అనుబంధం ఉంది. స్థానికుల విశ్వాసం ప్రకారం శకుంతల ఈ జలపాతం వద్ద తరచుగా స్నానం చేసేదని చెబుతారు. ఈ కారణంగా కుంటాల జలపాతం ఆధ్యాత్మికతతో కూడిన ప్రాధాన్యం కూడా సంతరించుకుంది. జలపాతం సమీపంలోని రాతిగుహల్లో ప్రతిష్ఠితమైన శివలింగాలు ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా జరిగే సోమన్న జాతరకు కేంద్రంగా నిలుస్తాయి. వేలాది మంది భక్తులు ఆ లింగాలను దర్శించుకుని పూజలు చేసి జాతరలో పాల్గొంటారు. కుంటాల పరిసరాలలో మూడు జలగుండాలు ఉండగా, వాటిలో ప్రముఖమైనది సోమన్న గుండం. అడవులతో నిండిన ఈ ప్రాంతం ప్రకృతి వైవిధ్యానికి నిలయం. టేకు చెట్లు అధికంగా ఉండే ఈ అటవీ ప్రదేశంలో అనేక జంతువులు, పక్షులు విస్తారంగా కనిపిస్తాయి. వర్షాకాలం రాగానే ఈ ప్రాంతం సజీవ చిత్రపటంలా మారుతుంది. జూలై నుండి సెప్టెంబర్ మధ్య కాలంలో కడెం నదిలో వరద నీరు ఉధృతంగా ప్రవహించి జలపాతం మరింత ఆకర్షణీయంగా మారుతుంది. ఈ సమయంలో ఒకేరోజులో పదివేల నుండి పదిహేను వేల వరకు సందర్శకులు రావడం సాధారణం. పర్యాటక శాఖ అంచనాల ప్రకారం వర్షాకాలంలో లక్ష మందికి పైగా పర్యాటకులు ఈ జలపాతం సోయగాన్ని ఆస్వాదించేందుకు వస్తారు. హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్, మహారాష్ట్రలోని నాందేడ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుండి కూడా విస్తారంగా సందర్శకులు తరలివస్తారు. టీఎస్‌ఆర్టీసీ వారాంతపు ప్రత్యేక బస్సు సర్వీసులు ఈ రద్దీకి సౌకర్యాన్ని కల్పిస్తున్నాయి. అయితే ఈ స్థలంలో పర్యాటక సౌకర్యాలు తక్కువగా ఉండటం పెద్ద సమస్యగా మారింది. పార్కింగ్ స్థలాలు, మరుగుదొడ్లు, త్రాగునీరు వంటి ప్రాథమిక సదుపాయాలు సరిపోక సందర్శకులు ఇబ్బందులు పడుతున్నారు. గత కొన్నేళ్లుగా స్థానిక ప్రజలు అభివృద్ధి కోసం విన్నవించినా ప్రతిపాదనలు పత్రాలపై మాత్రమే నిలిచిపోతున్నాయి. ఇదే సమయంలో భద్రతా పరమైన లోపాలు కూడా తీవ్ర సమస్యగా మారాయి. ఇప్పటివరకు జలపాతం వద్ద జారి పడటం, ఈతకు ప్రయత్నించడం వంటి కారణాలతో కనీసం ముప్పై అయిదు ప్రాణనష్టాలు సంభవించినట్లు అధికార గణాంకాలు

# అక్కన్నపేటలో అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జనం




**రామయంపేట,సెప్టెంబర్06(సూర్యరేఖ)** రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం గ్రామమంతా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.నిమజ్జన శోభాయాత్రలో గ్రామస్తులు ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.మహిళలు సంప్రదాయ వేషధారణలో కోలాటాలతో నృత్యాలు చేస్తూ వినాయకుడిని గంగమ్మ ఒడికి తీసుకెళ్లడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.చిన్నారులు,యువకులు కూడా డప్పు వాయిద్యాలు,నృత్యాలతో ఊరంతా ఉత్సవ శోభను పెంచారు.ఫ్రెండ్స్ యూత్ సభ్యులు నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.భక్తులు జైజై గణేశ్, గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేస్తూ ఊరంతా సందడి చేశారు.

## కష్టాలను తీర్చి ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషాలు వెల్లివిరియాలి..

**నవరతన్ ఇండోరియా**



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 06(సూర్యరేఖ)** కార్వాన్ టప్పాచబుత్ర మహాలక్ష్మినగర్ ప్రాంతంలో శ్రీపరశురామ్ సేవా మండలి వ్యవస్థాపక అధ్యక్షులు నవరతన్ ఇండోరియా గృహంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో విఘ్నేశ్వరుడి సన్నిదిలో కొలువుదీరిన ఆగణపతిని పూలతో అలకరించి రకరకాల పండ్లు,ఆహార పదార్థాలను నైవేద్యంగా సమర్పిస్తూ కుటుంభ సమేతంగా ప్రత్యేక పూజలు అర్చన,భండార్ కార్యక్రమాలను నిర్వహించి ప్రజలు కోరిన కోరికలు తీర్చాలని ఆశీసులు పొంది,భక్తి శ్రద్ధలతో నిమర్జనానికి తరలించారు.ఈ సందర్భంగా నవరతన్ ఇండోరియా మాట్లాడుతూ... లంబోదరుడి అనుగ్రహం ఎల్లవేళలా భక్తులపై ఉండాలని ఆయు రారోగ్యాలు,అష్టైశ్వర్యాలు కలగాలని విఘ్నాలను తొలగించే గణనాథుడు మన కష్టాలను తీర్చి ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషాలు వెల్లివిరియాలని మన సారా కోరుకుంతున్నానని అన్నారు.ఈ కార్యక్రమం లో కుటుంబ సభ్యులు లోకేష్ ఇండోరియా,లలితా ఇండోరియా,నంద శర్మ,మయూర్ శర్మ,భగవాన్, ఉపాధ్యాయ, తధితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనంలో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,సెప్టెంబర్ 06 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ,రామంతాపూర్, చిలుకానగర్,ఉప్పల్ డివిజన్లలో గణేశ్ యూత్ అసోసియేషన్ ఆదర్శనగర్,వరికుప్పల గణేష్ ఆధ్వర్యంలో భూలక్ష్మి ఫ్రెండ్స్ ఉప్పల్ భరత్ నగర్, ఓల్డ్ రామంతాపూర్ భవానినగర్,ముత్యాల యోగి ఆధ్వర్యంలో పొట్టేల్ పరేష్ కురుమ,రామ్ రెడ్డినగర్, హబ్సిగూడ డివిజన్,రామాంతపూర్ శ్రీనగర్ కాలనీ సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో మండప నిర్వాహకులు అద్వర్యంలో వినాయక నిమర్జనం ఊరేగింపులో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడి పాల్గొన్నారు.నిమజ్జనం పూర్తయ్యే వరకు అక్కడే ఉండి స్వయంగా పర్యవేక్షించి, భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో సవ్యంగా ఉత్సవాలు జరిపిన గణేష్ మండపాల నిర్వాహకుల కు అభినందనలు తెలిపారు.

## టీపీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన గడ్డం రవికుమార్




**ఉప్పల్,సెప్టెంబర్ 06(సూర్యరేఖ)**పటిష్టమైన నాయకత్వంతో అకుంఠిత దీక్షాదక్షతలతో మొక్కవోని పట్టుదలతో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రథసారథిగా ఏడాది పూర్తి చేసుకున్న ప్రజా నాయకుడు శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్,ను శనివారం రాష్ట్ర మాజీ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గడ్డం రవికుమార్,పీసీసీ జనరల్ సెక్రెటరీ కొమురయ్య,సత్యనారాయణమూర్తి, పింగళి ప్రసాద్ ప్రసాద్ యాదవ్,పాషా తదితరులు కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా గడ్డం రవికుమార్ మాట్లాడుతూ...టిపిసిసి అధ్యక్షుడిగా నియమితులైన నాటి నుంచి నేటి వరకు పార్టీలోని అన్ని వర్గాల నాయకులకు కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తూ సరియైన న్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. ఏడాది కాలంలో పార్టీని బలోపేతం చేస్తూ పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయడంలో ముందుంటూ అందరికీ సానుకూలంగా వ్యవహరిస్తున్న మహేష్ గౌడ్ అధిష్టాన వర్గం మన్ననలు అభినందనీయం అన్నారు.రాబోయే ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ అమలు కోసం ఎనలేని కృషి చేస్తున్న మహేష్ కుమార్ గౌడ్,కు బీసీ వర్గాలు అండగా ఉంటాయని అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు మహేష్ గౌడ్ చేస్తున్న కృషి ఎనలేని అన్నారు.

## డీజే వాడకం వల్ల అనర్థాలు,ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని పోలీసుల విజ్ఞప్తి




**బెల్లంపల్లి,సెప్టెంబర్06(సూర్యరేఖ)** వేడుకలు,ఊరేగింపులు,శుభకార్యక్రమాల్లో డీజే సౌండ్ సిస్టమ్‌ల వినియోగం విస్తృతంగా పెరుగు తోంది.అయితే ఈ అధిక శబ్దం ప్రజల ఆరోగ్యా నికి తీవ్ర ముప్పు కలిగిస్తోందని పోలీసులు హెచ్చరిస్తూ,ప్రజలు బాధ్యతతో వ్యవహరించా లని విజ్ఞప్తి చేశారు.వైద్య నిపుణుల సూచనల ప్రకారం, డీజే సౌండ్ వల్ల చెవుల్లో మోగుడు శబ్దం వినిపించడం,వినికిడి శక్తి తగ్గిపోవడం శాశ్వత నష్టం కలిగే అవకాశం ఉందని తెలిపా రు.అధికపు సౌండ్ వల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు,ఇది చాలా బాధాకరమని అధికారులు ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే,శబ్ద కాలుష్యం నిద్రలేమి,చిరాకు, అలసట,మానసిక ఒత్తిడి పెరగడానికి దారితీస్తుందని నిపుణులు స్పష్టం చేశారు.అధిక శబ్దం రక్తపోటు పెరగడం గుండె సంబంధిత వ్యాధులు ప్రేరేపించడం, హృదయంపై ఒత్తిడి పెరగడం వంటి సమస్యలకు కారణమవు తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు రోగులు ఈ శబ్దానికి త్వరగా ప్రభావితమవుతారని అధికారు లు గుర్తు చేశారు. అందువల్ల ప్రతి ఒక్కరూ సమాజ ఆరోగ్యాన్ని కాపాడుకునే బాధ్యతతో ముందుకు రావాలని పోలీసులు పిలుపునిచ్చా రు.వేడుకలు జరుపుకునే సమయంలో పరిమిత శబ్దాన్ని మాత్రమే వినియోగించి ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా బాధ్యతగా వ్యవహరిం చాలని విజ్ఞప్తి చేశారు.

## అప్పాజీపల్లి గ్రామంలో సగర సంఘం ఆధ్వర్యంలో గణేశ్ ప్రతిష్ట..



**అప్పాజీపల్లి,సెప్టెంబర్06 (సూర్యరేఖ)** సగర సంఘం ఆధ్వర్యంలో గ్రామంలో గణేశుని ప్రతిష్టించారు.గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ మండపానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై దర్శనమిచ్చారు. గణేశ్ వద్దకు వచ్చిన భక్తులకు సగరసంఘం గుర్తింపు గా ప్రత్యేక బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గణేష్ కమి టీ చైర్మన్ సంధిల సత్తయ్య సగర జిల్లా అధ్యక్షులు సంధిల సాయిలు సగర,గ్రామ అధ్యక్షులు శంకురి సాయిలు సగర, ఉపా ధ్యక్షులు రుక్కముల సంగయ్య సగర, మాజీ అధ్యక్షులు చెట్టుకింది సాయి లు సగర,మాజీ సర్పంచ్ మర్కరాములు సగర,సగర బంధువులు ఎల్లంపల్లి జగన్ సగర,చెట్టుకింది లక్ష్మయ్య సగర, తదితరులు పాల్గొన్నారు.

## దిశ్లోక ఉన్నత పాఠశాల డైరేక్టర్ బి.అన్వేష్ కు ఘనంగా సన్మానం..




**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 06(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ లోని దిశ్లోక ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని డా.సర్వేపల్లి రాధాకృషన్ జయంతి వేడుకల్లో డా.సర్వేపల్లి రాధాకృషన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో శ్లోక స్కూల్స్ చైర్మన్ బిట్లా శ్రీనివాస్ రెడ్డి,ట్రాస్మా రాష్ట్ర ప్రతినిధి,గ్రేటర్ హైద్రాబాద్ ట్రాస్మా వర్కింగ్ ప్రసిడెంట్,విఘ్నేశ్వరా ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బీరప్పగారి గలయ్య,పాఠశాల డైరేక్టర్ల బృంద దిశ్లోక ఉన్నత పాఠశాల డైరేక్టర్ బి.అన్వేష్,ను మర్యాద పూర్వకంగా శాలువాలు కప్పి,పుష్ప గుంచం అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ సన్మాన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నాగేశ్వర్ రావు,డైరేక్టర్లు రతన్ ప్రకాష్ జైస్వాల్, ఎం.తిరుమలరావు,తదితరులు పాల్గొన్నారు.

## మహేష్ కుమార్ గౌడ్ పార్టీని బలపరిచే దిశగా చేస్తున్న కృషి అభినందనీయం...

**మిత్ర కృష్ణ**



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 06(సూర్యరేఖ)** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేష్ కుమార్ గౌడ్ గౌడ్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పదవిలో ఒక సంవత్సరం విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా మిత్ర అసోసియేట్స్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఉమ్మడి రాష్ట్ర ఎస్సి సేల్ మాజీ చైర్మన్ ఆయిందాల కృష్ణ (మిత్రకృష్ణ) మర్యాదపూర్వకంగా కలసి శాలువా కప్పి సన్మానించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మిత్ర కృష్ణ మాట్లాడుతూ...మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీని బలపరిచే దిశగా చూపిస్తున్న కృషి,అయన నాయకత్వం ప్రశంసనీయ మైనదని కొనియాడారు.ఆయన భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు.

## వేలం పాటలో లడ్డును దక్కించుకున్న బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జి మోహన్



**అందోల్,సెప్టెంబర్06 (సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన రాయికోడ్ లోని భద్రకాళి సమేత వీరభ ద్రేశ్వర స్వామి దేవాలయంలో ప్రతిష్టించిన వినాయకుని పద కొండు రోజులు అఖండ పూజలు అందుకొని శనివారం నిమజ్జనంలో భాగంగా వేలంపాటలో లడ్డును బహుజన సమాజ్ పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ పిప్పడుపల్లి మోహన్ రూ.55 వేలకు సొంతం చేసుకున్నాడు.ఆయనకు వీరబద్దేశ్వర స్వామి టెంపుల్ ఆలయ కమిటీ ఘనంగా సన్మానించి లడ్డు ప్రసాదాన్ని అందజేయడం జరిగింది.తదనంతరం ఆటా పాటలతో భక్తి శ్రద్ధలతో పురవీధుల గుండా ఊరేగింపుగా చిన్నారులు నృత్యాలు యువకుల ఆటపాటలు కోలాటాలతో భక్తిశ్రద్ధలతో మండల కేంద్రంలోని వీరభద్వేశ్వర వినాయకుని నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమంలో యూసుపూర్ బోయిని గోపాల్ ముదిరాజు యం,ప్రవీణ్ రాయికోడ్ అంజి ముదిరాజు,గ్రామ పెద్దలు,యువకులువివిధ సంఘాల నాయకులు భారీగా పాల్గొన్నారు .

# దేశ భవిష్యత్తు ఉపాధ్యాయుని చేతుల్లోనే




రవీందర్ రెడ్డి

**కామారెడ్డి. సెప్టెంబర్ 06(సూర్యరేఖ)** అంకితభావంతో విధులను నిర్వర్తించి ఉత్తమ పౌరులను తయారు చేయాలిని డాక్టర్.గిరెడ్డి రవీందర్ రెడ్డి అన్నారు.శనివారం రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేషన్ బిల్డర్స్ అవార్డ్స్ 2025 కార్యక్రమాన్ని రోటరీ క్లబ్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి లుగా విచ్చేసిన కామారెడ్డి ఎంఈఓ ఎల్లయ్య రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ జైపాల్ రెడ్డి,లు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు చేతుల్లోనే దేశ భవిష్యత్తు దాగి ఉందని అంకితభావంతో విధులను నిర్వర్తించి ఉపాధ్యాయ వృత్తికి న్యాయం చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులు తమ పిల్లలను ఎన్నో ఆశలు,ఆశయాలతో పంపించడం జరుగుతుంద ని వారి ఆశయాలు ఆకాంక్షలు నెరవేరే విధంగా ఉపాధ్యాయులు విద్యాబోధన చేసి ఆదర్శంగా నిలిచి సమాజ అభివృద్ధికి బోధపడాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న 16 మందికి నేషనల్ బిల్డర్స్ అవార్డును అందజేయడం జరిగింది.ఈ అవార్డుకు ఎంపిక చేసినందుకు రోటరీ క్లబ్ కు అవార్డు గ్రహీతలు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శంకర్,ప్రధాన కార్యదర్శి సబ్బని కృష్ణ హరి,కోశాధికారి పర్శ వెంకటరమణ,ప్రాజెక్టు చైర్మన్ శ్రీశైలం రొటేరియన్స్ నాగభూషణం, డాక్టర్ గిరెడ్డి రవీందర్ రెడ్డి, సుధాకర్ సంతోష్ ధనుంజయ్ కాశీనాథం,లు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి గణేష్ నిమజ్జన పనులను దగ్గరుండి పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్ రమేష్





**బెల్లంపల్లి,సెప్టెంబర్06(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో గణనాథుని నిమజ్జన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రమేష్ స్వయంగా దగ్గరుండి అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఎమ్మెల్యే ఆదేశాలను సారాంశంగా తీసుకొని,భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా శ్రద్ధగా పనులను సమన్వయం చేశారు. నిమజ్జన ప్రాంతాల్లో శుభ్రత రహదారులపై కాంతి ఏర్పాట్లు,రవాణా సౌకర్యాలు భద్రతా చర్యలు అన్నింటినీ వ్యక్తిగతంగా పరిశీలించారు. భక్తులు ఎటువంటి కష్టాలు పడకుండా,సాఫీగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా చేసిన రమేష్ సేవలను ప్రజలు అభినందించారు.ఆయన కృషి వల్ల పట్టణంలో శాంతి భద్రతలతోపాటు,భక్తి వాతావరణంలో కార్యక్రమం సాఫీగా ముగిసింది. కమిషనర్ రమేష్‌ను స్థానిక ప్రజలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# వినాయక నిమజ్జనోత్సవం లో పాల్గొన్న గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్





**ఉప్పల్,సెప్టెంబర్ 06(సూర్యరేఖ** గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా పలు చోట్లలో నిర్వహించిన అన్నదాన,నిమజ్జన కార్యక్రమాల్లో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎస్వీనగర్ కాలనీ మణికంఠ యూత్ అసోసియేషన్,మర్రిగూడెం కే.ఎల్.రెడ్డి నగర్,శివాజీ సోల్జర్స్,బిర్లా మందిర్ రాజీవ్ గృహకల్ప,ఎఫ్.సి.ఐ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నిమజ్జన కార్యక్రమంలో నెమలి అనిల్ కుమార్ పాల్గొన్నారు

# వ్యవసాయ వర్సిటీ సిబ్బందికి 4వ తేదీనే జీతాల చెల్లింపు



ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య

**రాజేంద్రనగర్,సెప్టెంబర్06(సూర్యరేఖ)** శనివారం కొన్ని వార్తాపత్రికల్లో రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల సిబ్బందికి జీతాలు ఇంతవరకు ఇవ్వలేదని వచ్చిన వార్తల్లో వాస్తవం లేదని,ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సిబ్బందికి సెప్టెంబర్ 4వ తేదీనే జీతాలు చెల్లించడమే కాకుండా,పెన్షనర్లకు కూడా పెన్షన్ పూర్తిస్థాయిలో చెల్లించామని ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ఒక ప్రకటనలో తెలిపారు. గత 20 మాసాల నుండి వ్యవసాయ విశ్వవిద్యాలయం సిబ్బందికి ప్రతినెల మూడో తారీకు లోపు జీతాలు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నామని అలాగే,పెన్షనర్లకు కూడా పెన్షన్ ను గత పది నెలల నుండి ప్రతినెల 1వ తేదీనే చెల్లిస్తున్నట్లు ఉపకులపతి తెలిపారు. సమాజంలో బాధ్యత గల స్థానంలో ఉన్న కొందరు ప్రముఖులు పూర్తిస్థాయి సమాచారం లేకుండా విశ్వవిద్యాలయాల సిబ్బందికి ఉపాధ్యాయ దినోత్సవం ఐన ఐదో తారీకు వచ్చినా కూడా జీవితాలు చెల్లించ లేదంటూ అవాస్తవాలతో కూడిన ప్రకటనలు చేయడం దురదృష్టకరమని ఉపకులపతి ఆవేదన వ్యక్తం చేశారు.

## పద్మశ్రీ మందకృష్ణను సన్మానించిన కొయ్యల ఏమాజి



**బెల్లంపల్లి సెప్టెంబర్ 06(సూర్యరేఖ)** సామాజిక ఉద్యమ నాయకులు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు,పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి,బిజెపి నాయకులు పులగం తిరుపతి,జిల్లా కార్యదర్శి మహేందర్ గౌడ్,అధికార ప్రతినిధి కృష్ణ దేవరాయలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీతో ఉన్న ఫొటోను బహుకరించారు.తాండూరు మండల కేంద్రంలో ఓ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వచ్చిన ఆయనను కలిసి సన్మానించారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వం నుండి పద్మశ్రీ అవార్డు పొందిన సందర్భంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గోవర్ధన్,తాండూరు మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రావణ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు సంఘర్ష శీతల్,తదితరులు పాల్గొన్నారు.

## లడ్డు వేలంపాటలో రూ.6.60 లక్షలకు లడ్డూ కైవసం చేసుకున్న జంధ్యాల శ్రీనివాస్

శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, అసోసియేషన్ అధ్యక్షులు బండారు వెంకట్రావు



**ఉప్పల్,సెప్టెంబర్ 06(సూర్యరేఖ)** రామంతపూర్ ప్రధాన రహదారి డిమార్ట్ వద్ద 33వ సంవత్సరం శ్రీలక్ష్మి గణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలోని గణనాథుని లడ్డును శనివారం నిర్వహించిన వేలం పాటలో స్థానిక కాంట్రాక్టర్ జంధ్యాల శ్రీనివాస్ (బొట్టు శీను)రూ.6.66 లక్షలకు కైవసం చేసుకున్నారు.లడ్డు కైవసం చేసుకున్న జంధ్యాల శ్రీనివాస్,ను మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్,శ్రీలక్ష్మి గణపతి ఫ్రెండ్స్ అధ్యక్షులు బండారు వెంకట్రావు,కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా బండారు వెంకట్రావు మాట్లాడుతూ...నవరాత్రి ఉత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు

## నష్టపోయిన పంట వివరాల సేకరణ..




**నిజాంపేట,సెప్టెంబర్06(సూర్యరేఖ)**మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో శనివారం భారీ వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతుల వివరాలను సేకరించారు.ఈ సందర్భంగా వ్యవసాయ విస్తీర్ణ అధికారి శ్రీలత మాట్లా డుతూ భారీ వర్షాల కారణంగా పంట మునిగిపోవడం ఇసుక మెట్టలు నేలకొరిగిన పంటల వివరాలను సేకరిస్తున్నామన్నారు.పంట నష్టపోయిన రైతులు వ్యవసాయ అధికారులకు పట్టా పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు,బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ అందించాలని పంట నష్టపోయిన రైతులు వివరాలను ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు సందీప్ గౌడ్,బొమ్మెన శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి ప్రజాలకు అభినందనాలు

నీలం చిన్నరాజులు



**కామారెడ్డి,సెప్టెంబర్06 (సూర్యరేఖ)** కామారెడ్డి పట్టణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర విజయవంతంగా పూర్తి చేసిన కుల సంఘాలకు, యువజన సంఘాలకు మరియు శోభాయాత్రకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సహకరించిన అధికారులకు,పోలీసు సిబ్బందికి,మున్సిపల్ సిబ్బందికి అన్ని శాఖల అధికారులకు,ప్రతి ఒక్కరికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్నరాజులు ధన్యవాదాలు తెలిపారు.

## కెసిఆర్ పై అభిమానం చాటుకున్న యువకులు



**నిజాంపేట,సెప్టెంబర్06(సూర్యరేఖ)** మాజీ ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖరరావు పట్ల అభిమానం చెక్కుచెదరలేదు. నిజాం పేట మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి వినాయక నిమజ్జన కార్యక్రమంలో భాగంగా యూత్ కమిటీ సభ్యులు బీఆర్ఎస్ పాలనలో గడిచిన పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులను వర్ణిస్తూ పాడిన పాటకు అనుగుణంగా స్టెప్పులు వేస్తూ అభిమానాన్ని చాటుకున్నారు.తెలంగాణలో కేసీఆర్ చేసిన పనులనుయావత్ తెలంగాణ ప్రజలు మర్చిపోకపోవడం మరొక్కసారి రుజువు అయింది.

## ఉప్పల్ భగాయత్ లో లడ్డు వేలంలో రూ.3.45 లక్షలు పలికిన గణేష్ లడ్డు..

కైవసం చేసుకున్న ఆరెంజ్ ఆర్త అపార్ట్మెంట్ వాసులు



**ఉప్పల్,సెప్టెంబర్ 06(సూర్యరేఖ)**ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్ హెచ్ఎండిఏ లేఔట్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వినాయకుని వద్ద 11రోజులు విశిష్ట పూజలందుకున్న గణేష్ లడ్డు వేలం పాటలో రూ. 3. 45 లక్షలకు లేఔట్ లోని ఆరంజ్ ఆర్ధ అపార్ట్మెంట్ వాసులు దక్కించుకున్నారు.ఈ సందర్భంగా లేఅవుట్ వాసులందరూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గంగపుత్ర సంఘం గణేషుడి లడ్డును రూ.3లక్షలకు పిట్టల సుజన్ సొంతం..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్06(సూర్యరేఖ)** కార్వాన్ సజ్జీమండి ప్రాంతంలోని గంగపుత్ర సంఘం గణేష్ ఉత్సవ సమితి ఆద్వర్యంలో మండపంలో ప్రతిష్ఠించిన విఘ్నేశ్వరుడి వద్ద గల లడ్డును ఆనవాయితీ ప్రకారం నిర్వహించిన వేలం పాటలో రూ. 3లక్షలకు వేలంపాటలో పిట్టల సుజన్ లడ్డును సొంతం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు దోర్తుల శ్రీనివాస్,ప్ర.కార్యదర్శి ఆనందేశి వేణు బాబు,గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు నాసా సుధాకర్,ప్ర.కార్యదర్శి గుర్రం సత్యనారాయణ,కట్ట శ్రీకాంత్,కోశాధికారి చింత శ్రీకాంత్,గణేష్ ఉత్సవ సమితి మరియు గంగపుత్ర సంఘం సభ్యులు పిట్టల సుజన్ ను శాలువాతో ఘనంగా సత్కరించి లడ్డును అందజేయడం జరిగింది.

## ఘనంగా రామాయంపేట పట్టణంలో గణేష్ నిమజ్జనోత్సవం..



**రామాయంపేట,సెప్టెంబర్06 (సూర్యరేఖ)** రామాయంపేట మున్సిపల్ పట్టణంలో గణేష్ వినాయక నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా కొనసాగింది.ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో అన్నిరకాల సదుపాయాలను కల్పించారు.నిమజ్జనం కోసం క్రేన్‌లు,విద్యుత్ అలంకరణలు స్విమ్మర్లు,ఫైర్ ఇంజన్,హెల్త్ శాఖ సిబ్బంది,పోలీసులు,రెవెన్యూ అధికారులు పాల్గొని భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.మున్సిపల్ కమిషనర్ ఎం. దేవేందర్,మేనేజర్ రఘువరన్ మాట్లాడుతూ...భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సురక్షితంగా నిమజ్జన కార్యక్రమం పూర్తి చేసుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ స్వాగత వేదికను సందర్శించిన కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్





**ఉప్పల్,సెప్టెంబర్ 06(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ ఎల్లగొని ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాగత వేదికను సందర్శించడం జరిగింది.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ... 11 రోజులు పవిత్ర పూజలు అందుకొని నిమజ్జనానికి బయలుదేరిన గణనాధులకు స్వాగత వేదిక ఏర్పాటు చేసి వారికి స్వాగతం పలుకుతూ మండప నిర్వాహకులకు మంచినీళ్లు పులిహోర పొట్లాలు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులను అందజేశారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితికి భాగ్యనగరంలోనే ఒక ప్రత్యేకత ఉందని,ప్రతి ఒక్కరినీ సంఘటితం చేసి ఐక్యతను చాటే ఉత్సవ సమితి సభ్యులందరినీ వినాయక చవితి సందర్భంగా అభినందిస్తూ వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కమిటీ సభ్యులు రెడ్డిగారి దేవేందర్ రెడ్డి, ఈగ సంతోష్ ముదిరాజ్,కోకొండ జగన్,చిలుకూరి శ్రీకాంత్,విటల్,వినోద్,బొమ్మల సుధాకర్, పాల్గొన్నారు.

# గత 60సం.లుగా కుందన్ లాల్ జైస్వాల్ సిరిమోరియా పరివార్ స్వాగత వేదిక



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 06(సూర్యరేఖ)** వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని వినాయక విగ్రహాల నిమర్జన మహోత్సవంలో శాంతిని కాంక్షిస్తూ మతసామరస్యాలను కాపాడేందుకు గత 60 సంవత్సరాలుగా పురాణపూల్ సర్కిల్ వద్ద కుందన్ లాల్ జైస్వాల్ సిరిమోరియా పరివార్ పేర వేదికను ఏర్పాటు చేసి నిమర్జనంకు వచ్చే గణేష్ విగ్రహాలకు స్వాగతం పలుకుతూ భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించడం జరుగుతుందని రాజేంద్రప్రసాద్ జైస్వాల్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా "సూర్యరేఖ"ప్రతినిధితో రాజేంద్రప్రసాద్ జైస్వాల్ మాట్లాడుతూ...వేదిక ద్వారా నిమర్జనానికి తరలి వచ్చే వినాయక విగ్రహాల వాహనాలకు తమ పూర్వీకుల కాలం నుండి గత 60 సంవత్సరాలుగా పూజలు నిర్వహించడం నిర్వాహకులను సత్కరించడం ఆనవాయతీగా జరుగుతుందన్నారు.వేదిక ద్వారా ఉత్సవాలలో పాల్గొని భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.వేదికను అలంకరించిన పోలీస్ అధికార అనధికార రాజకీయ సంఘ సేవకులను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉదయ్ రాజ్,వినయ్ రాజ్,నరేంద్ర ప్రసాద్ రవీందర్ జితేందర్,మహావీర్,కళ్యాన్,వర్ధన్ తదితరులు ఉత్సవ విగ్రహాలకు స్వాగతం పలుకుతూ పూజలునిర్వహించి,ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగస్వాములైనారు.

# వినాయక నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,సెప్టెంబర్ 06(సూర్యరేఖ)** గణేష్ నవరాత్రుల సందర్భంగా ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ దగ్గర ఏర్పాటు చేసిన చేసినా మహాగణనాధుని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విఘ్నాలను తొలగించే ఆవిగ్నేశ్వరుడీ ఆశీస్సులతో ప్రజలందరూ ఆయుఆరోగ్యాలు మరియు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు కోరుకున్నట్లు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి నాయకులు ముస్తి ప్రభాకర్,మంద సుమన్ రెడ్డి,అన్ రెడ్డి రాజీ రెడ్డి,పాలకుర్తి ప్రవీణ్,లింగాల ఐలేష్,వేణు మహంకాళి సంతోష్ రామ్ సంతోష్ బుచ్చిరెడ్డి,ప్రవీణ్,ప్రశాంత్ రెడ్డి,శ్రీదర్,విక్రమ్ గౌడ్ రాజేష్,లక్ష్మణ్,మేకల రాగవేందర్ రెడ్డి,దీపు గౌడ్,చింటు కాలనీ అసోసియేషన్ సభ్యులు, వినాయక ఉత్సవ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్ గణేష్ నిమజ్జనానికి స్వాగతం పలికిన ముస్లిం సోదరులు



**జల్ పల్లి,సెప్టెంబర్06(సూర్యరేఖ)** బాలాపూర్ గణేష్ నిమజ్జనం సందర్భంగా రాయల్ కాలనిలో ముస్లిం సోదరులు సాయిద్ ఖాన్ ఆధ్వర్యంలో స్వాగతం పలికి నిమజ్జనంలో పాల్గొన్న భక్తులకు మంచి నీటి బాటిల్స్,టాటాగ్లూకోస్,చల్లని పానీయలు పంపిణి చేసిన దృశ్యం.

# విద్యార్థులే దేశానికి వనరులు..





## ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి



**రాజేంద్రనగర్,సెప్టెంబర్06(సూర్యరేఖ)** విద్యార్థులు దేశానికి అపార వనరులని శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ దండ రాజిరెడ్డి అన్నారు. విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన గుణాత్మక విద్యను అందించేందుకు ఉద్యాన విశ్వవిద్యాలయం ప్రణాళికలు రూపొందిస్తుందని తెలిపారు. 2025 సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించిన రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును మోజర్ల ఉద్యాన కళాశాలకు చెందిన డాక్టర్ షహనాజ్ అందుకున్న సందర్భంగా ఆయన అభినందించారు. మెరుగైన ఆవిష్కరణలతో రాష్ట్రంలోని ఉద్యానరైటంగానికి పంటల సాగు లాభసాటిగా మార్చేందుకు ప్రొఫెసర్లు,శాస్త్రవేత్తలు కృషి చేయాలని కోరారు.

# వీఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిమజ్జనం





**మణికొండ,సెప్టెంబర్06(సూర్యరేఖ)**గణనాధుని కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని వీఆర్ 4 సహయోగ్ చారిటుబల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు అన్నారు.మణికొండ మున్సిపాలిటీ పరిధిలో గణనాధున్ని నెక్నంపూర్ సరస్సులో నిమజ్జనం చేశారు.ఈ మేరకు భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ట్రస్టు ఆధ్వర్యంలో చర్యలు తీసుకున్నారు. అంతేకాకుండా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.దాదాపు వెయ్యికి పైగా భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ట్రస్టీలు దిలీప్ కక్కడ్,తబ్రేజ్ హుస్సేన్ మోహన్ కుమార్ ఆలస్యం నవీన్ కుమార్,బొడ్డు శ్రీధర్,సుమనళిని సంగం శ్రీకాంత్ హరి హరనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కన్నాల గ్రామపంచాయతీ భూములు పేదలకు కేటాయించాలి

రైతు కార్మిక సంఘాల వేదిక డిమాండ్







**బెల్లంపల్లి,సెప్టెంబర్06(సూర్యరేఖ)** కన్నాల గ్రామపంచాయతీ సర్వే నంబరు 60లోని యాభై ఐదు ఎకరాలు పద్దెనిమిది గుంటల ప్రభుత్వ భూమిని పేదలకు,ఇంద్రమ్మ గృహాల కోసం కేటాయించాలి అని రైతు కార్మిక సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేసింది.ప్రభుత్వ భూములు కొంతమంది ప్రజాప్రతినిధులు,వ్యాపారస్తుల చేతికి వెళ్లి రియల్ ఎస్టేట్ వ్యాపారం జరుగుతోందని వేదిక తీవ్రంగా విమర్శించింది.అక్రమంగా లవని పట్టాలు జారీ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని,గుట్టలను తొలగించి చెరువులు పునరుద్ధరించాలని కోరారు.టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి మణిరామ్ సింగ్ మాట్లాడుతూ...భూములు మాఫియాలకు కాకుండా పేదలకు అందాలి.ఆ లక్ష్యం సాధించే వరకు పోరాటం కొనసాగుతుంది "అన్నారు.ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ,కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు-లెనినిస్టు),ఎస్జికెఎస్,ఏఐకెకెఎస్ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు తీర్చి దిద్దేది గురువులే

శ్రీచైతన్య పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం..
ప్రిన్సిపాల్ ఎం.రమేష్




**మందమర్రి,సెప్టెంబర్06(సూర్యరేఖ)** విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేది గురువులేనని, పుస్తక పఠనం ద్వారా విద్యార్థులు భవితకు బంగారు బాటలు వేసుకోవాలని శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.రమేష్ అన్నారు.శనివారం మందమర్రి పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్వేపల్లి రాధకృష్ణ చిత్ర పటానికి ప్రిన్సిపాల్ ఎం.రమేష్ ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం.రమేష్ మాట్లాడుతూ... విద్యార్థులకు శక్తి,యుక్తి,స్ఫూర్తి గురు ప్రవచనాలే విద్యార్థుల మనోవికాసానికి ఊపిరులని, తల్లిదండ్రుల తర్వాత స్థానం పొందే విశిష్ట వ్యక్తిత్వం గురువుదేనని,విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసి జీవితాన్ని మలిచే శిల్పి గురువు అని గుర్తు చేశారు.విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, ఉపాధ్యాయుడు నిరంతరం విద్యార్థిగా ఉన్నప్పుడే దేశానికి ఉత్తమ పౌరులను అందించగలరని అన్నారు.విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరినప్పుడే ఉపాధ్యాయుడికి సంతృప్తి అని అన్నారు. అధ్యాపకులను విద్యార్థులు శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్లు శ్రీవిద్య ఏజీఎం అరవింద్ రెడ్డి,కోఆర్డినేటర్ నాగరాజు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీన్ నాగేశ్వరరావు,సిబ్యాచ్ ఇన్చార్జి లావణ్య ప్రైమరీ ఇంచార్జి నూకల సునీత, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తాండూర్ మండలంలో మహాధర్నా సన్నాహక సదస్సు..

పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు శాలువాతో సన్మానం చేసిన బిజెపి నాయకురాలు,న్యాయవాది నల్లుల సంగీత.



**బెల్లంపల్లి సెప్టెంబర్ 06(సూర్యరేఖ)** తాండూర్ మండలంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ మహాధర్నా సన్నాహక సదస్సు జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పద్మశ్రీ గ్రహీత మందకృష్ణ మాదిగను బీజేపీ నాయకులు శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి బీజేపీ నాయకురాలు,అడ్వకేట్ నల్లుల సంగీత స్వయంగా వేదికపైకి వచ్చి మందకృష్ణ మాదిగకు శాలువా కప్పి సన్మానించారు.సదస్సులో మాట్లాడిన మందకృష్ణ మాదిగ పేదలు మరియు బలహీన వర్గాలకు పెన్షన్ల పెంపు అత్యవసరమని,ప్రజల హక్కుల సాధన కోసం ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. స్థానిక ప్రజలు విస్తృతంగా హాజరై,పెన్షన్ల పెంపు కోసం జరగబోయే మహాధర్నాకు మద్దతు తెలిపారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే యువ మంచ్ భక్తులకు ప్రసాద వితరణ.




**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్06(సూర్యరేఖ)**వినాయక చవితిని పురస్కరించుకొని 9రోజుల పటు భక్తుల పూజలందుకొని కార్వాన్,లంగర్ హౌస్ పరిసర ప్రాంతాలల్లో వినాయక మండపంలో వినాయక విగ్రహాలు నిమర్జనానికి బయలుదేరుతున్న సందర్భముగా మహాత్మజ్యోతిరావు పూలే యువ మంచ్ తరఫున తరఫున పురానాపూల్ టీంకి బార్ ప్రక్కన భక్తులకు తగు నీటి సరఫరా,ప్రసాద వితరణ కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహాత్మజ్యోతిరావు పూలే యువ మంచ్ రాష్ట్ర అధ్యక్షులు కేయం.గురుచరణ్,రాష్ట్ర అధికార ప్రతినిధి ఎం.ప్రభాకర్,రాష్ట్ర యువజన అధ్యక్షులు పుట్టపాక మహేందర్,కనకదుర్గ దేవాలయం ప్రెసిడెంట్ పోలే నాగేష్ మణికంఠ,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జి.నరేష్ కుమార్,మహేందర్ సింగ్,అభిషేక్,రోహన్,జంగన్న,అమర్నాథ్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిమజ్జనం





**మణికొండ,సెప్టెంబర్06(సూర్యరేఖ)** గణనాధుని కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని వీఆర్ 4సహయోగ్ చారిటుబల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు అన్నారు.మణికొండ మున్సిపాలిటీ పరిధిలో గణనాధున్ని నెక్నంపూర్ సరస్సులో నిమజ్జనం చేశారు.ఈ మేరకు భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ట్రస్టు ఆధ్వర్యంలో చర్యలు తీసుకున్నారు.అంతేకాకుండా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.దాదాపు వెయ్యికి పైగా భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ట్రస్టీలు దిలీప్ కక్కడ్,తబ్రేజ్ హుస్సేన్ మోహన్ కుమార్,ఆలస్యం నవీన్ కుమార్,బొడ్డు శ్రీధర్,సుమనళిని,సంగం శ్రీకాంత్,హరి హరనాథ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్ సీల్లో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి

**అడిషనల్ డీఎంహెచ్ఓ సుమలత వెల్లడి.**

**ఆలమూరు, సెప్టెంబర్ 06,(మీ వార్త ప్రతినిధి)** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా డివిజన్ పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి స్వచ్ఛ అవార్డు సాధనకు కృషి చేయాలని కొత్తపేట అడిషనల్ డీఎంహెచ్ఓ ఎం.సుమలత అన్నారు. పెదపల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. వైద్య, ఆరోగ్య సేవలు అందిస్తున్న తీరును స్థానిక రోగులను అడిగి తెలుసుకున్నారు. పీహెచ్ సీ పరిసరాల పరిశుభ్రతను స్వయంగా ఆమె పరిశీలించారు. అలాగే రికార్డులను పరిశీలించి వైద్యాధికారులు డి.సాయికిశోర్, కె.బాగ్యశ్రీకి పలు సూచనలు, సలహాలు అందజేసారు. సంపూర్ణ పారిశుద్ధ్యంలో ప్రత్యేకను నిలుపుకున్న డివిజన్ పరిధిలోని ఒక పీహెచ్ సీకి వచ్చే నెల అక్టోబర్ రెండున గాంధీ జయంతిని పురస్కరించుకుని స్వచ్ఛ భారత్ అవార్డును ప్రధానం చేయనున్నట్లు అడిషనల్ డీఎంహెచ్ఓ సుమలత పేర్కొన్నారు. సీహెచ్ఓ ఎంఎస్ఎన్ రెడ్డి, హెచ్ఈఓ ఏవివి రాజా, సూపర్వైజర్ ఎం.ముద్రగడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





## గణనాధుని నిమజ్జనంలో పాల్గొన్న మైలార్ దేవ్ పల్లి బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్






**రాజేంద్రనగర్,సెప్టెంబర్06(సూర్యరేఖ)** గణనాధుని ఉత్సవాల్లో పాల్గొని నవరాత్రులను ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉందని మైలార్ దేవ్ పల్లి బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు.మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ప్రగతికాలనీ,లాల్ బహదూర్ నగర్,మైలార్ దేవ్ పల్లి,బాబుల్ రెడ్డినగర్ పోచమ్మ దేవాలయం వీధి,బొడ్రాయి,యూత్ బిల్డింగ్ వద్ద వినాయకుని మండపాల వద్ద 11 రోజులు పూజలు నిర్వహించి 11వ రోజు నిమజ్జనానికి బయలుదేరివెళ్లారు.పూజలు నిర్వహించి లడ్డు వేలంపాట నిర్వహించారు.దీంతో పాటు శోభాయాత్రలో ఆయన పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటరమణ గుప్తా జగన్ సంతూగౌడ్ పోతురాజు మల్లేష్ లక్ష్మణ్ అనిల్,అంగాద్ భాయ్ బెల్లంపల్లి వెంకటేష్ సందుల హనుమంతు,శంకర్ అంజి,కుమార స్వామి శేఖర్ బొంబాయి రవి,తిమ్మప్ప సింహాద్రి రామక్రిష్ణ సతీష్,నరేష్ ప్రవీణ్ సన్నీ,మహేష్,పండ్ల సాయి,వివిధ బస్తీ నాయకులు,నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

## గణేష్ నిమజ్జన ఉత్సవాల్లో పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి





**రాజేంద్రనగర్,సెప్టెంబర్06(సూర్యరేఖ)** గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఘనంగా పూజలు అందుకున్న గణనాధున్ని నిమ్మజనానికి తరలించారు. దీంతో నిమజ్జనానికి తరలుతున్న గణనాధులకు రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి స్వాగతం పలికారు.డివిజన్ పరిధిలోని పలు వినాయక మండపాలలో ఆయన చివరి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.డివిజన్ పరిధిలోని అనేక ప్రాంతాల నుండి నిమజ్జనానికి బయలుదేరుతున్న గణనాధుల నిమజ్జనం వైభవంగా కొనసాగుతున్నయన్నారు.అదేవిధంగా మండప నిర్వాహకులకు,యువకులకు తగిన సలహాలు సూచనలు చేస్తూ పండుగను శాంతియుత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యువకులు అందరూ పోలీసులకు సహకరిస్తూ సమన్వయంతో వ్యవహరించాలన్నారు.


## గణనాధున్ని లడ్డును దక్కించుకున్న పట్లోల సింరిత రెడ్డి



**రాజేంద్రనగర్,సెప్టెంబర్06(సూర్యరేఖ)** గణనాధుని కరుణ కటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని పట్లోల సింరిత రెడ్డి అన్నారు. శ్రీమణికంఠ భక్త సమాజం వారి ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు నిమజ్జోత్సవ కార్యక్రమంలో గణనాధుని లడ్డూ వేలం నిర్వహించారు. గణనాధుని లడ్డూను పట్లోల సింరిత రెడ్డి రూ.3,25,100 లకు కైవసం చేసుకున్నారు.గణనాధుని లడ్డూను వేలంలో కైవసం చేసుకున్న పట్లోల సింరిత రెడ్డికి 200 గ్రాముల వెండి పళ్ళెం బహుమతిగా అందజేశారు. అలాగే గణనాధుని లడ్డూను వేలంలో కైవసం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీమణికంఠ భక్త సమాజం సభ్యులు పూజా కార్యక్రమాన్ని ఘనంగా జరిపించారు.

## గణనాధుని ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి..

**గంగాల అమర్నాథ్ రెడ్డి,బీట్యూరి ప్రదీప్,లు**



**రాజేంద్రనగర్,సెప్టెంబర్06(సూర్యరేఖ)** గణనాధుని ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని గంగాల అమర్నాథ్ రెడ్డి,బీట్యూరి ప్రదీప్, లు అన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పర్ పల్లి వీరాంజనేయ భక్త సమాజం వినాయకుడి లడ్డు రూ.7 లక్షల 1లకు దక్కించుకున్నారు. రాజేంద్రనగర్ పరిధిలోని ఉప్పర్ పల్లి వీరాంజనేయ భక్త సమాజం ప్రతిష్టాత్మకంగా ప్రతిష్ఠించిన వినాయకుడి లడ్డూ వేలంలో రికార్డు ధర పలికింది.అత్తాపూర్‌కు చెందిన వారు కలిసి లడ్డూను రూ.7,00,001 కు కైవసం చేసుకున్నారు.వేలంలో ఉత్సాహంగా పాల్గొన్న భక్తులు గణేశుడికి నైవేద్యంగా సమర్పించిన లడ్డూ పొందడానికి పోటీ పడ్డారు.చివరికి గంగాల అమర్నాథ్ రెడ్డి,బీట్యూరి ప్రదీప్ బృందం అత్యధిక ధరకు లడ్డూను సొంతం చేసుకుని విశేష ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా భక్త సమాజం సభ్యులు గణేశుని ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆకాంక్షించారు.

## కేయూ ఓపెన్ పీజీ,డిగ్రీ కోసం 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోండి..




**బెల్లంపల్లి,సెప్టెంబర్ 06(సూర్యరేఖ)** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో గల కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య విభాగంలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఓపెన్ పీజీ,డిగ్రీ కోర్సులలో ప్రవేశాలు జరుగుతున్నాయి. ఈనెల10వ తేదీలోగా విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్,ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ఓపెన్ పీజీ కోర్సుల్లో ఎంఏ అన్ని సబ్జెక్టులతో పాటు ఎం.కామ్ కూడా అందుబాటులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు.అలాగే ఓపెన్ డిగ్రీ కోర్సుల్లో బీఏ,బీకాం,బీఎస్సీ అన్ని కోర్సులలోనూ ప్రవేశాలు కలవని వివరించారు.ఆసక్తి గల విద్యార్థులు పీజీ కోసం స్టడీ సెంటర్ కోడ్ నంబర్ 770,డిగ్రీ కోసం స్టడీ సెంటర్ కోడ్ నంబర్ 043 ద్వారా వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఆన్లైన్ అప్లికేషన్ ప్రింట్ అవుట్ తీసుకొని సంబంధిత సర్టిఫికెట్లతో కలిపి రెండు సెట్లలో బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ,పీజీ కళాశాలలోని కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య స్టడీ సెంటర్‌కు సమర్పించాలని సూచించారు.వివరాలకు 9959269975 నంబర్‌లో సంప్రదించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ కోరారు.

# నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్




**రాజేంద్రనగర్,సెప్టెంబర్06(సూర్యరేఖ)** గణనాధుని నిమజ్జన వేడుకల్లో భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ అన్నారు.శనివారం నిమజ్జన వేడుకల్లో భాగంగా రాజేంద్రనగర్ ఇన్స్పెక్టర్ కాస్ట్రో రెడ్డి భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉపాధ్యక్షులు నారగూడెం మల్లారెడ్డిలతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో శ్రీప్రణవ భక్త సమాజం హైదర్ గూడ అధ్యక్షులు మోంద్ర నర్సింహా,ప్రధాన కార్యదర్శి పుస్తకాల అశోక్ ముఖ్య సలహాదారులు కొలన్ సుభాష్ రెడ్డి మ్యాదం రామేశ్వర్ రావు మోంద్ర కొమురయ్య బర్ల మల్లారెడ్డి కే.హరినాథ్ ఎస్.బీ.హరినాథ్,లక్ష్మీ నారాయణ రెడ్డి, ఎం.బాలు,ఎస్.భజరంగ్ రెడ్డి,కైల రవీందర్ రెడ్డి, సాబాధ విజయ్,రాజు బీ.శ్రీనివాస్ ప్రసాద్, సాయియాదవ్,స్టార్ చిన్న,విశ్వనాథ్ రెడ్డి అరుణ్ యాదవ్,గురుప్రీత్ సింగ్ భక్తులు సమాజం సభ్యులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పుల్లూరి సోదరులకు మాతృవియోగం..



**రామకృష్ణాపూర్,సెప్టెంబర్ 06(సూర్యరేఖ)** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మాజీ వార్డు కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్,మాజీ ఎంపిటిసి పుల్లూరి కళ్యాణ్ సోదరుల మాతృమూర్తి అనారోగ్యంతో శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందారు.రెండవ వార్డు జ్యోతినగర్ లోని వారి స్వగృహంలో శనివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ వార్డ్ కౌన్సిలర్లు,వివిధ పార్టీ నాయకులు,కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది,వివిధ యూనియన్ నాయకులు పాల్గొని వారి తల్లి పార్థివదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి వారి తల్లి ఆత్మకు శాంతి చేకూరాలని ఆభగవంతుని ప్రార్ధిస్తూ..ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## రూ1,51,116లకు పలికిన లడ్డూ..



**జల్‌పల్లి,సెప్టెంబర్06(సూర్యరేఖ)** మామిడిపల్లి నేతాజీ యువజన సంఘం వినాయకుని లడ్డూ ప్రసాదం వేలంలో రూ1,51,116లకు లాల్ ప్రవీణ్ గౌడ్,లాల్ నవీన్ గౌడ్,దక్కించుకున్నారు.

## రూ.3.37లక్షలకు పలికిన గణనాధుని లడ్డు




**రాజేంద్రనగర్,సెప్టెంబర్06(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ శ్రీరఘువీర భక్త సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని లడ్డును గజగౌనీ దయానంద్ గౌడ్,ముద్దగౌని విశ్వనాథ్ గౌడ్,లు లడ్డును రూ.3.37 లక్షలకు దక్కించుకున్నారు.

# అమ్మాయిలు అన్ని రంగాల్లో రాణించాలి

ల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్.

**నారాయణపేట,సెప్టెంబర్06(సూర్యరేఖ):** బాలికలు ఆరోగ్యం,స్వీయరక్షణకై మెళకువలు కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమశాఖ -జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... బాలికలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. వ్యక్తిగతపరిశుభ్రత వ్యాయామంతో పాటు స్వీయరక్షణకై మెళకువలు కలిగి ఉండాలన్నారు.పౌష్టికాహారంతో ఆరోగ్యాన్ని కాపాడు కోవాలన్నారు. విద్యావకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతలక్ష్యాలను నెరవేర్చుకుంటూ గమ్యాలను చేరుకోవడానికి దృఢ సంకల్పం కలిగి ఉండాలన్నారు. అమ్మాయిలు అన్ని రంగాలలో రాణించాలన్నారు. ప్రతి ఒక్కరూ బాలికా విద్యపై ప్రత్యేక శ్రద్ధ,లింగ సమానత్వం బాల్యవివాహాల



నిర్మూలనకు బాధ్యతాయుతంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ సూచించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జిల్లా సంక్షేమాధికారి (ఇంచార్జి)రాజేందర్ గౌడ్ డిప్యూటీ డి. ఎంహెచ్ ఓ డా.శైలజ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ యాదమ్మ మహిళా సాధికారత కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ నర్సింహులు,జెండర్ స్పెషలిస్టులు అనిత నరసింహ భారతి ప్రాజెక్టు అసోసియేట్ నరేష్, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ లక్ష్మికాంత్,అధ్యాపకులు విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఉత్కంఠగా వేలం పాటలు పోటీపడి దక్కించుకున్న భక్తులు

**రాజేంద్రనగర్,సెప్టెంబర్06 (సూర్యరేఖ)** విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరుడి ప్రసాదం అంటే భక్తులకు పరమ పవిత్రం.ఆ లడ్డూ తింటే వినాయకుడి కరుణ కటాక్షాలు లభిస్తాయని నమ్మకం.అందుకే నవరాత్రుల పాటు పూజలందుకున్న గణేశుడి చేతిలోని లడ్డూను దక్కించుకునేందుకు భక్తులు పోటీ పడుతారు. నిమజ్జనం రోజు వేలం పాడి మరి చేజిక్కించుకుంటారు. శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో పలువురు భక్తులు ఇలానే లడ్డూను దక్కించుకున్నారు.



**బండ్లగూడలో రూ.2.31 కోట్లు పలికిన గణేశుడి లడ్డూ..**

రాజేంద్రనగర్ బండ్లగూడ జాగీర్‌లోని కీర్తిరిచ్మండ్ విల్లాలో జరిగిన గణేశ్ లడ్డూ వేలం రికార్డు ధర పలికింది.శుక్రవారం రాత్రి జరిగిన లడ్డూ వేలంలో కీర్తి రిచ్మండ్ విల్లావాసులు రూ.2,31,95,000 పైగా చెల్లించి దక్కించుకున్నారు.

**గగన్ పహాడ్ బస్తీలో రూ.2.55 లక్షలు పలికిన లడ్డూ..**

**సొంతం చేసుకున్న సంపూర్ణ బాయ్ (బాయమ్మ)**

మైలార్ దేవ్ పల్లి డివిజన్ గగన్ పహాడ్ బస్తీలో శ్రీశివ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ వినాయకుడి వద్ద లడ్డూను వేలం వేయగా.. అదే బస్తీకి చెందిన సూరెడ్డి నరసింహారెడ్డి సంపూర్ణ బాయ్ (బాయమ్మ) మధ్యన పోటాపోటీన కొనసాగిన వేలంపాటలో రూ.2.55556 లక్షలకు సంపూర్ణ బాయ్ (బాయమ్మ) దక్కించుకున్నారు.ఆమె వరుసగా ఐదుసార్లు వేలంపాటలో లడ్డూను సొంతం చేసుకుంది.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం..




**మందమర్రి,సెప్టెంబర్06(సూర్యరేఖ)** గురుపూజోత్సవం సందర్భంగా మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని పలువురు స్థానిక ప్రముఖులు ఘనంగా సన్మానించి, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. శనివారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మందమర్రి మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో మండలంలో పని చేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను మండల విద్యాధికారి ఎం.దత్తమూర్తి,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,బాలల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ,మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ సార తస్నీమ్,లు ఘనంగా శాలువాతో సన్మానించి ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దేశ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని అన్నారు.ఈ సందర్భంగా ఉత్తమ పురస్కారం అందుకున్న ఉపాధ్యాయులను సహచర ఉపాధ్యాయులు,సన్నిహితులు,అభినందనలు తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సత్కారం..




**మందమర్రి,సెప్టెంబర్ 06(సూర్యరేఖ)**మందమర్రి మండలంలోని పొన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న కలుపాల శ్రీనివాసం మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని మండల విద్యావనరుల కేంద్రంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్.రాజేశ్వర్, మండల విద్యాధికారి దత్తుమూర్తి,శ్రీనివాసం ను ఘనంగా సత్కరించి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ... పొన్నారం జిల్లా పరిషత్ పాఠశాలలో గత రెండు సంవత్సరాలుగా ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయినిగా విధులు నిర్వహిస్తూ పాఠశాలలో విద్యార్థుల విద్యాభివృద్ధి కి విశేష కృషి చేస్తున్నారని,ఆయన చేసిన సేవలకు ఫలితంగానే మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారని అన్నారు.పొన్నారం పాఠశాల ఉపాధ్యాయునికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం పాఠశాలకు గర్వకారణ మన్నారు.ఈ కార్యక్రమంలో పొన్నారం పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ రాఫిల్ రెడ్డి,మోడల్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సారాతస్నీం, పొన్నారం పాఠశాలలో గతంలో ఉపాధ్యాయులుగా చేసిన సత్యనారాయణ,రామకృష్ణాపూర్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,పొన్నారం మాజీ వార్డు సభ్యులు గడ్డం శ్రీనివాస్,ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఈద లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనానికి తరలి వెళ్లిన సాయి హనుమాన్ కాలనీ గణేష్..

**పది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించిన మహిళలు.**

**-రెండవ సంవత్సరము స్వామివారి లడ్డు వేలం పాట దక్కించుకున్న డాక్టర్ గీతావిశ్వనాథ దంపతులు.**




**నారాయణపేట,సెప్టెంబర్ 06(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా జరుపుకునే గణేష్ ఉత్సవాల లో భాగంగా ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా



నిర్వహించడం జరిగింది. సాయి హనుమాన్ కాలనీ వాసుల ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలలో చివరి రోజు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి,గణేశుని నిమజ్జనం ఊరేగింపులో పిల్లలు,పెద్దలు,మహిళలు ఎంతో ఆసక్తికరంగా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఇది ఇలా ఉండగా గణేశుని వేలం పాటలో గత సంవత్సరం వరుసగా రెండవ సంవత్సరం డాక్టర్ గీతా విశ్వనాధ్,దంపతులు స్వామివారి లడ్డు సొంతం చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ గీతావిశ్వనాధ్,అన్నపూర్ణ శివరాజ్,శ్యామల వెంకట్రామిరెడ్డి రవిరెడ్డి,శ్రీనివాస్,ప్రభాకర్ రెడ్డి,ప్రవీణ్, శివ,సురేష్,కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన పోలు సుజాతకు ఘన సన్మానం

**మందమర్రి,సెప్టెంబర్ 06(సూర్యరేఖ)** గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని మందమర్రి పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా విశిష్ట సేవలతో విద్యారంగాన్ని అలంకరించిన దిగ్గజం,మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన పోలు సుజాతను సన్మాన పత్రాలతో ఘనంగా సన్మానించారు.ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతీ యేడు జిల్లా స్థాయిలో అందించే ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను మొట్టమొదటి సారిగా మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలతో పాటుగా ప్రైవేటు పాఠశాలలలో ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి పురస్కారం ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు శనివారం మండల విద్యావనరుల కేంద్రంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్, మండల విద్యాధికారి దత్తుమూర్తి,ఆదర్శపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సారా తస్నీమ్,లు పోలు సుజాతను ఘనంగా సత్కరించి,ప్రశంసాపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథి ఎంపీడీఓ ఎన్.రాజేశ్వర్, ఎంఈఓ దత్తుమూర్తి,లు మాట్లాడుతూ...డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తిని పవిత్రమైనదిగా భావించి విద్యా బోధన చేసేవారని తెలిపారు.దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే రూపు దిద్దుకుంటుందని అన్నారు.ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకే అన్నట్లు విద్యార్థులు ఎంత ఎత్తుకు ఎదిగిన ఉపాధ్యాయుల వద్ద ఓనమాలు నేర్చుకున్న వారేనని అందుకే వారికి సముచిత గౌరవం దక్కుతుందన్నారు. గురువులు జీవిత మార్గదర్శకులని సమాజ నిర్మాణ శిల్పులని పేర్కొన్నారు.తల్లితండ్రి గురువు నిత్యం పూజ్యనీయులని అన్నారు.మాంటిస్సోరి పాఠశాల ఉపాధ్యాయురాలు పోలు సుజాతకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం పాఠశాలకు గర్వకారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,అవార్డు గ్రహీతలు,సహచర ప్రైవేటు ఉపాధ్యాయులు, మాంటిస్సోరి పాఠశాల కరస్పాండెంటు పోలు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.




## రూ.1.12 లక్షలకు లడ్డును దక్కించుకున్న గొరిగె శ్రీనివాస్..





**రాజేంద్రనగర్,సెప్టెంబర్06 (సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని లక్ష్మీగూడ జంభవంతుని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి లడ్డు వేలం పాట శనివారం నిర్వహించారు.వేలంలో స్వామివారి లడ్డును సొంతం చేసుకునేందుకు చాలామంది పోటీ పడ్డారు. చివరికి లక్ష్మీగూడ బస్తీకి చెందిన గొరిగె శ్రీనివాస్ రూ.1.12 లక్షలకు పాటపడి దక్కించుకున్నారు.యూత్ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు లడ్డును అందజేసి ఘనంగా సన్మానించారు. పోటాపోటీగా జరిగిన లడ్డువేలం పాటలో తనను లడ్డు వరించడం ఎంతగానో సంతోషం కలిగించిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## రికార్డు ధర పలికిన అత్తాపూర్ గణేష్ లడ్డు..


**రూ.12.51 లక్షలకు పలికిన లడ్డు..**



**రాజేంద్రనగర్,సెప్టెంబర్06 (సూర్యరేఖ)** గణనాధుని గణేష్ లడ్డు రికార్డు ధర పలికింది. అత్తాపూర్ లో అత్యంత మహిమానిత్వ పురాతన పోచమ్మ ఆలయం వద్ద ఉన్న"న్యూ స్టార్స్ భక్త సమాజ్" గణేశ్ లడ్డు ప్రసాదంను గుమ్మడి బ్రదర్స్ భూపాల్ రెడ్డి దక్కించుకున్నారు. వేలంపాటలో గత రికార్డ్ ని బీట్ చేస్తూ రూ.12.51 లక్షలకు గుమ్మడి బ్రదర్స్ భూపాల్ రెడ్డి దక్కించుకున్నారు.గత ఏడాది కంటే.. ఈసారి రూ.1.35 లక్షలు అదనంగా వేలంలో లడ్డూ ధర పలికింది.అత్తాపూర్ లో లడ్డూ వేలంలో ఇదే రికార్డ్ కావడం విశేషం.అత్తాపూర్ లడ్డూ ప్రసాదం వేలం హోరాహోరీగా సాగింది.అత్తాపూర్ గణేషుడితో పాటు పది రోజులు భక్తులతో పూజలను అందుకున్న లడ్డూ రికార్డ్ ధర పలికింది.అత్తాపూర్ అత్యంత మహిమానిత్వ పురాతన పోచమ్మ ఆలయం వద్ద ఉన్న "న్యూ స్టార్స్ భక్త సమాజ్" కమిటీ గణేష్ సభ్యులు,నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిపారు.

# వినాయకా..సెలవిక..!







**బై బై గణేశా..వినాయకా..వీడ్కోలిక..రాజేంద్రనగర్ సర్కిల్ లో ప్రశాంతంగా ముగిసిన నవరాత్రి ఉత్సవాలు**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్06(సూర్యరేఖ)** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసాయి.11 రోజుల పాటు భక్తులతో విశిష్ట పూజలందుకున్న బొజ్జ గణపయ్యలను శనివారం నిమజ్జనంకు తరలించారు.గణపతి బొప్పా మోరియా అంటూ యువకులు కేరింతల మధ్య గణనాథులను ఊరేగింపుగా తీసుకవెళ్లారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని వివిధ కూడళ్లలో గల వినాయక మండపాల వద్ద ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఆయా ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో పూజా సామగ్రి,లడ్డు వస్త్రాలు తదితర వాటికి వేలం పాట నిర్వహించారు.భక్తులు పోటాపోటీగా వేలం పాడి దక్కించుకున్నారు. అనంతరం ప్రత్యేక వాహనాల్లో ఉత్సవ మూర్తులను ప్రతిష్టించి డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపు నిర్వహించారు.మహిళలు,యువకులు, చిన్నారులు,పెద్దలు నృత్యాలు చేస్తూ వీడ్కోలు పలికారు.దారి వెంట భక్తులు,మహిళలు గణనాథులకు మంగళ హారతులతో నీరాజనాలు. పలికారు.

**భారీగా పోలీస్ బందోబస్తు..**

ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సైబరాబాద్ సీపీ ఆదేశాల మేరకు రాజేంద్రనగర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ సారథ్యంలో సీఐలు ప్రత్యేక పోలీస్ బృందాలు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు.పెట్రోలింగ్ బృందాలు గస్తీ తిరుగుతూ యువతను కట్టడి చేశారు.నిమజ్జనం వేడుకలు వేడుకలు తెల్లవారు జాము వరకు కొనసాగాయి.

## హబ్సిగూడ సీట్ నెంబర్ 8లో రూ.81వేలకు గణేష్ లడ్డు కైవసం చేసుకున్న ధర్మేంద్రనాయక్



**ఉప్పల్,సెప్టెంబర్ 06 (సూర్యరేఖ)** హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్-8లో శ్రీ వినాయక యూత్ అసోసియేషన్ వారి అధ్వర్యంలో కొలువై ఉన్న వినాయకుడి 22 కిలోల గణేష్ లడ్డును హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన-కార్యదర్శి దేవాదాయ ధర్మాదాయశాఖ శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయం ఎన్జీఆర్ఐ హబ్సిగూడ,డైరెక్టర్ ధర్మేంద్ర నాయక్(ధర్మా) రూ.80100-లకు దక్కించుకోవడం జరగింది.ఈ సందర్భంగా శ్రీవినాయక యూత్ అసోసియేషన్ సభ్యులు ధర్మేంద్రనాయకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సంవత్సరము ఆయన అనుకున్న కోరికలు నెరవేరాలని వారు ఆకాంక్షించారు.

## గంగమ్మ ఒడికి గణనాధులు..

**రామాయంపేట మండల వ్యాప్తంగా ఘనంగా శోభాయాత్ర..**



**రామాయంపేట,సెప్టెంబర్06(సూర్యరేఖ)**మండల కేంద్రమైన రామయంపేట తోపాటు మండల పరిధిలోని పలు గ్రామాలలో వినాయక నవరాత్రులు ముగియడంతో శనివారం ఆయా గ్రామాలకు చెందిన వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు గణనాధులకు ప్రత్యేక పూజలను నిర్వహించి వినాయక ఉత్సవ విగ్రహాలను అందంగా ముస్తాబు చేసి భక్తిశ్రద్ధలతో శోభాయాత్ర నిర్వహించారు.రామాయంపేట పట్టణంలోని వివేకానందకాలనీలో వాల్మీకి ఫ్రెండ్స్ యువసేన వినాయక మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక ఊరేగింపు అందరిని అలరించింది.మహిళలు పెద్ద ఎత్తున వినాయక ఊరేగింపులో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు డాన్సులు చేశారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి ఫ్రెండ్స్ యూత్ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు. తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య సమస్యలతో యువకుడు ఆత్మహత్య..



**మందమర్రి,సెప్టెంబర్06(సూర్యరేఖ)**అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.పట్టణంలోని యాపల్ ఏరియాలో నివసిస్తూ డ్రైవర్ గంధం వేణు (32)అనే యువకుడు అనారోగ్య సమస్యల కారణంగా జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గత కొంతకాలంగా కాలేయ సంబంధిత వ్యాధితో పాటు ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు.సుమారు నాలుగు సంవత్సరాల క్రితం తల్లిదండ్రులు మరణించడంతో,అప్పటి నుండి అతని అన్నలు,అక్క సంరక్షణలో బాగోగులను చూసుకుంటున్నారు.శుక్రవారం రాత్రి తన సోదరుడు గంధం రమేష్‌తో కలిసి భుజించిన అనంతరం నిద్రిస్తానని చెప్పి తన గదిలోకి వెళ్ళిన మృతుడు వేణు శనివారం ఉదయం ఎంతసేపటికీ బయటకు రాకపోవడంతో,అతని సోదరుడు రమేష్ గదిలోకి వెళ్లి చూడగా,ఫ్యాన్‌కు ఉరి వేసుకుని వేలాడుతూ కనిపించాడు.మృతునికి ఇంకా వివాహం కాలేదు,ఒక అక్క,ఇద్దరు అన్నలు ఉన్నారు.ఈ సంఘటనపై మృతుని అన్న గంధం రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.



## పుష్పరాజ్‌ను ఫాలో అవుతున్న పృథ్వీరాజ్ సుకుమారన్.. ఇంతకీ విలాయత్ బుద్ధ టీజర్ చూశారా..?

తెలుగు ప్రేక్షకులను పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమారన్ గోట్, సలార్ సినిమాలతో తెలుగు ప్రేక్షకుల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్నాడు. ప్రస్తుతం జక్కన్న, మహేశ్‌బాబు కాంబోలో వస్తున్న ఎస్ఎస్ఎంబీ 29లో కీలక పాత్రలో నటిస్తున్నాడు. మాతృభాష మలయాళంతో పాటు ఇతర భాషల సినిమాలు చేస్తున్నప్పుడు కథల ఎంపికలో ఆచితూచి ముందుకెళ్తుంటాడు. పృథ్వీరాజ్ సుకుమారన్ పాత్ర ప్రేక్షకులపై బలమైన ప్రభావం చూపించేలా ఉంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. కాగా ఇప్పుడు పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తోన్న మలయాళ థ్రిల్లర్ ప్రాజెక్ట్ విలాయత్ బుధ విడుదలకు ముస్తాబవుతోంది. తెలుగుతోపాటు పాన్ ఇండియా భాషల్లో టీజర్ విడుదలైంది. అయితే ఈ టీజర్ చూస్తే సినిమాలో చాలా సన్నివేశాలు అల్లు అర్జున నటించిన పుష్ప సినిమాను గుర్తు తెచ్చేలా ఉన్నాయి. టీజర్ కట్ చేసిన తీరు చూస్తే ఫస్ట్ ఫ్రేమ్ నుంచి చివరి షాట్ వరకు చాలా సన్నివేశాలు పుష్ప మూవీని ప్రతిబింబించేలా ఉండటం చూడొచ్చు. అంతేకాదు టీజర్‌లో నువ్వేమైనా పుష్ప అనుకుంటున్నవా రా.. అని పోలీసాఫీసర్ అంటుంటే.. నో తను ఇంటర్‌నేషనల్.. మనం లోకల్ అని అంటున్నాడు పృథ్వీరాజ్ సుకుమారన్. 2020లో మలయాళం రైటర్ జీఆర్ ఇందుగోపన్ విలాయత్ బుద్ధ అనే (మలయాళం) నవలను లాంచ్ చేశారు. ఈ నవల ఆధారంగా విలాయత్ బుద్ధ వస్తోంది. ఈ నవలకు సూపర్ క్రేజ్ రావడంతో పెద్ద సంఖ్యలో అమ్ముడైంది. ఓ స్కూల్ టీచర్ తన ఇంటి ప్రాంగణంలో అరుదైన గంధపు చెట్లను రహస్యంగా పెంచుతుంటాడు. అయితే ఓ స్మగ్లర్ కన్ను స్కూల్ టీచర్ పెంచుతున్న గంధపు చెట్లపై పడుతుంది. అయితే ఆ స్మగ్లర్ సదరు స్కూల్ టీచర్ దగ్గర చదువుకున్న మాజీ విద్యార్థి కావడం కథలో ట్విస్ట్. ఇద్దరి మధ్య ఘర్షణ కాస్తా ఊరికి.. అక్కడి నుండి మాఫియా కనెక్ట్ అయే క్రమంలో ఎలాంటి పరిణాలు చోటుచేసుకున్నాయనేది స్టోరీ. కథ, థీమ్ వేరే అయిప్పటికీ మొత్తానికి విలాయత్ బుద్ధ టీజర్‌ను గమనిస్తే మాత్రం చాలా సీన్లు పుష్ప ఫ్రాంచైజీని గుర్తుకు తెస్తాయి. మరి పృథ్వీరాజ్ సుకుమారన్ పుష్పరాజ్‌ను ఫాలో అయి పాన్ ఇండియా బాక్సాఫీస్‌ను బద్దలు కొట్టాలని ప్లాన్ చేశాడా..? ఏంటీ విజువల్స్ చూసిన వాళ్లు అనుకుంటున్నారు.

## బిగ్‌బాస్ 9లో నాగదుర్గ క్లారిటీ ఇచ్చిన ఫోక్ డ్యాన్సర్




తిన్నాతిరం పడతలే, ఎర్ర ఎర్ర రుమాల్ కట్టి, దారిపొంటత్తుండు, నా పేరే ఎల్లమ్మ.. వంటి పాటలతో యూట్యూబ్‌లో సెన్సేషన్ అయింది ఫోక్ డ్యాన్సర్ నాగదుర్గ నాలుగేండ్ల వయసులోనే కూచిపూడి నేర్చుకుంది. పద్నాలుండేగ్ల వయసులో పేరిణి నాట్యం నేర్చుకుంది. నృత్యకారిణిగా ఎన్నో ప్రదర్శనలు ఇచ్చిన ఆమె నల్గొండలో నాగదుర్గ నృత్యాలయం కూడా స్థాపించింది. లాక్‌డౌన్‌లో ఆమె నటించిన తిన్నాతిరం పడతలే.. పాట వంద మిలియన్ల వ్యూస్ సాధించింది.

ఫోక్ సాంగ్స్ క్వీన్

ఆ పాటతో ఆమెకు అవకాశాలు కుప్పలుతెప్పలుగా వచ్చాయి. ఎన్నో యూట్యూబ్ సాంగ్స్‌లో అందంగా స్టెప్పులేసింది. నాని హీరోగా నటించిన శ్యామ్ సింగరాయ్‌లో నటించే ఛాన్స్ వచ్చిందట! అలాగే అశోకవనంలో అర్జున కల్యాణం మూవీలో హీరోయిన్‌గా అడిగారట! కానీ ఆ అవకాశాలను తిరస్కరించిన నాగదుర్గ.. నటన అంటే ఇష్టమే కానీ నాట్యంలో డాక్టరేట్ సాధించాలనేది నా కల అని చెప్పుకొచ్చింది. పీహెచ్‌డీ పట్టా చేతికొచ్చాకే సినిమాల గురించి ఆలోచిస్తానన్న ఈమె కలివి వనం అనే ఒకే ఒక్క సినిమాలో మాత్రం నటిచింది.

బిగ్‌బాస్‌పై ఆసక్తి లేదు

ఇంతలో నాగదుర్గ తెలుగు బిగ్‌బాస్ తొమ్మిదో సీజన్‌లో పాల్గొననుందని ప్రచారం జోరందుకుంది. ఈ ప్రచారంపై నాగదుర్గ స్పందించింది. తాను బిగ్‌బాస్ 9వ సీజన్‌కు వెళ్లడం లేదని క్లారిటీ ఇచ్చింది. ఈ షోకి వెళ్లాలన్న ఆసక్తి తనకు ఏమాత్రం లేదని తెలిపింది. కాబట్టి ఈ ప్రచారానికి ఇంతటితో ఫుల్‌స్టాప్ పెట్టమని కోరింది. అయితే త్వరలోనే ఓ పెద్ద అప్‌డేట్ ఇవ్వనున్నట్లు పేర్కొంది.



## మళ్లీ తెలుగు డైరెక్టర్‌తో సినిమా చేసేందుకు సిద్ధమైన ధనుష్.. హ్యాట్రిక్ కోసం ప్లానింగ్

తెలుగు సినిమాలు పాన్ ఇండియా స్థాయిలో అద్భుత విజయాలు సాధిస్తుండడంతో ఇప్పుడు అందరి దృష్టి టాలీవుడ్‌పైనే ఉంది. బాహుబలి, ఆర్ఆర్ఆర్, పుష్ప వంటి బ్లాక్‌బస్టర్ల ప్రభావంతో ఇతర భాషల హీరోలు కూడా తెలుగులో అవకాశాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్ "మహానటి", "సీతారామం", "లక్కీ భాస్కర్" సినిమాల ద్వారా తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరయ్యాడు..ఇప్పుడు అదే బాటలో కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ కూడా తెలుగు దర్శకులతో వరుసగా సినిమాలు చేస్తున్నాడు. వెంకీ అట్లూరి డైరెక్షన్‌లో వచ్చిన 'సార్' మూవీ మంచి హిట్‌గా నిలవగా, ఇటీవల శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వచ్చిన 'కుబేర' చిత్రంతో మరో విజయాన్ని ఖాతాలో వేసుకున్నాడు. ప్రస్తుతం తమిళంలో తన దర్శకత్వంలో 'ఇడ్లీ కడై' అనే సినిమాను రూపొందిస్తూనే, మరోవైపు కొత్త తెలుగు ప్రాజెక్ట్‌కు కూడా సైన్ చేసినట్టు ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. 2018లో 'నీదీ నాదీ ఒకే కథ' సినిమాతో దర్శకుడిగా పరిచయమైన వేణు ఊడుగుల, 2022లో 'విరాట పర్వం' ద్వారా విమర్శకుల ప్రశంసలు అందుకున్నాడు. అయితే ఆ చిత్రం కమర్షియల్‌గా పెద్ద విజయం సాధించకపోయినా, వేణుకు మంచి డైరెక్టర్‌గా గుర్తింపు దక్కింది. మూడేళ్ల తర్వాత అతను మళ్లీ డైరెక్షన్ చేసేందుకు రెడీ అయ్యాడు. తాజాగా వేణు ఊడుగుల ఓ పవర్‌ఫుల్ కథతో మళ్లీ తెరపైకి వచ్చాడట. ఈ కథను కోలీవుడ్ స్టార్ ధనుష్‌కు వినిపించగా, ఆయన కథ విని వెంటనే ఓకే చెప్పినట్టు సమాచారం. ఈ ప్రాజెక్ట్‌ను యూవీ క్రియేషన్స్ నిర్మించనున్నట్లు ఫిలింనగర్‌లో చర్చ నడుస్తోంది. అన్ని అనుకున్నట్లుగా సాగితే, ఈ చిత్రం గురించి త్వరలోనే అధికారిక ప్రకటన రావొచ్చని సినీ వర్గాలు చెబుతున్నాయి. గతంలో ఈటీవీ విన్‌తో కలిసి 'రాజు వెడ్స్ రాంబాబు' అనే చిత్రాన్ని నిర్మించిన వేణు, మళ్లీ డైరెక్ట్ చేయనున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. 'సార్', 'కుబేర' చిత్రాలతో ఇప్పటికే రెండు విజయాలను అందుకున్న ధనుష్, ఇప్పుడు వేణు ఊడుగుల దర్శకత్వంలో రూపొందబోయే ఈ కొత్త చిత్రంతో తెలుగులో హ్యాట్రిక్ హిట్ సాధించాలనే ఉద్దేశంతో ఉన్నాడని టాక్. ధనుష్ ఎలాంటి పాత్రలో కనిపించనున్నాడన్నది ప్రస్తుతం ప్రేక్షకుల్లో ఆసక్తి రేపుతోంది. ఇదిలా ఉండగా, ఇటీవల బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్‌తో ధనుష్ డేటింగ్‌లో ఉన్నాడని వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే.

## నాగ చైతన్య క్లాప్.. కొత్త సినిమాను ప్రారంభించిన అల్లరి నరేష్




ఒకవైపు ఆల్కాహాల్ సినిమాను విడుదలకు సిద్ధం చేస్తునే మరో కొత్త సినిమాను ప్రారంభించాడు అల్లరి నటుడు నరేష్. తన కెరీర్‌లో 65వ సినిమాగా రాబోతున్న ఈ ప్రాజెక్ట్ నేడు పూజా కార్యక్రమాలతో అధికారికంగా ప్రారంభమైంది. ఈ చిత్రం పౌరాణిక హాస్యభరిత కథాంశంతో రూపొందుతున్నట్లు చిత్ర బృందం తెలిపింది. ఈ సినిమా ప్రారంభోత్సవానికి పలువురు సినీ ప్రముఖులు హాజరుకాగా.. యువ నటుడు అక్కినేని నాగ చైతన్య క్లాప్ కొట్టాడు. దర్శకుడు బాబీ కెమెరా స్విచ్ ఆన్ చేయగా.. తొలి షాట్‌కి దర్శకుడు వి.ఐ. ఆనంద్ దర్శకత్వం వహించారు. దర్శకులు వశిష్ట, విజయ్ కుమార్, మరియు రామ్ అబ్బరాజు స్క్రిప్ట్‌ను చిత్ర బృందానికి అందజేశారు. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ చిత్రానికి చంద్రమోహన్ సి దర్శకుడు కాగా, హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండ మరియు అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై లెమన్ ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సంగీత దర్శకుడిగా చైతన్ భరద్వాజ్, ఎడిటర్‌గా ఛోటా కె. ప్రసాద్ వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రంలో అల్లరి నరేష్ సరికొత్త పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం.




## 'ప్రొద్దుటూరు దసరా' ఎంగేజింగ్‌గా ఉంది: దర్శకుడు కరుణ కుమార్

'ఓ ఘటన లేదా, వ్యక్తికి సంబంధించిన విషయాల్ని, నిజాల్ని చూపించే డాక్యుమెంటరీస్ ఉంటాయి. ఓ సరైన డాక్యుమెంటరీకి సినిమా కంటే పెద్ద రీచ్ ఉంటుంది. డాక్యుమెంటరీ అంటే ఎంగేజింగ్‌గా ఉండదని అంతా అనుకుంటారు. కానీ 'ప్రొద్దుటూరు దసరా' ఎంతో ఎంగేజింగ్‌గా, అద్భుతంగా అనిపించింది' అన్నారు దర్శకుడు కరుణ కుమార్. బాల్కనీ ఒరిజినల్స్, బుశెట్టి జువెల్లర్స్ సమర్పణలో ప్రేమ్ కుమార్ వలపల నిర్మాతగా తీసిన డాక్యుమెంటరీ 'ప్రొద్దుటూరు దసరా'. మురళీ కృష్ణ తుమ్మ ఈ డాక్యుమెంటరీని తెరకెక్కించారు. ఈ డాక్యుమెంటరీని శుక్రవారం (సెప్టెంబర్ 5) నాడు ప్రదర్శించారు. ఈ ప్రత్యేక ప్రదర్శనకు కరుణ కుమార్, విప్లవ్, మహేష్ విట్టా, ఉదయ్ గుర్రాల ముఖ్య అతిథులుగా విచ్చేశారు. డాక్యుమెంటరీ స్క్రీనింగ్ అనంతరం.. ఈ సందర్భంగా దర్శకుడు కరుణ కుమార్ మాట్లాడుతూ .. డాక్యుమెంటరీ అంటే ఇలానే తీయాలి అనే నియమాల్ని బద్దలు కొడుతూ. ప్రొద్దుటూరు దసరా'ని అద్భుతంగా తెరకెక్కించారు. యశ్వంత్ నాగ్ మంచి మ్యూజిక్ ఇచ్చారు. ఆర్ఆర్, పాట విన్నా కూడా గూస్ బంప్స్ వచ్చాయి. ఏఐని వాడుకుని గొప్పగా చూపించారు. ఇంటర్నేషనల్ వైడ్‌గా డాక్యుమెంటరీలను ఎన్నో ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో ప్రదర్శిస్తుంటారు. డాక్యుమెంటరీ అనేది దృశ్యరూపంలో ఉండే చరిత్ర. 'ప్రొద్దుటూరు దసరా'ని అద్భుతంగా తీసిన ప్రతీ ఒక్కరికీ కంగ్రాట్స్' అని అన్నారు. నిర్మాత ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ... ఇప్పటి వరకు మా ఏరియా అంటే వయలెన్స్ మాత్రమే ఉంటుందని అంతా అనుకుంటూ ఉన్నారు. కానీ ఇప్పుడు మా మూలాల్లోని కథల్ని చూపిస్తాను. యశ్వంత్ మ్యూజిక్, నిఖిల్ కెమెరా వర్క్ గొప్పగా వచ్చింది. ఈ డాక్యుమెంటరీకి సహకరించిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్' అని అన్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,